ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 191 | విజయవాడ, జనవరి 11, 1968 గురువారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పేపర్లో ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఇందిరపై స్త్రీల ముట్టడి

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 10 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం కాంగ్రెసు పెండాల్‌కు వచ్చినప్పుడు వివిధ భాషా ప్రాంతాల స్త్రీలు పెక్కుమంది ఆమెను ఆదరాతిశయంతో చుట్టుముట్టారు. సేవాదళ వలంటీర్లు వారిని అదుపులో పెట్టలేకపోయారు. తర్వాత వారు ప్రధానితో కలిసి విడివిడిగా ఫొటోలు తీయించుకున్నారు.

"విద్యాధిక యువకులను కాంగ్రెసు ఆకర్షించాలి"

అప్పుడే అది పటిష్ఠమైన సంస్థగా వర్ధిల్లగలదని శ్రీ నిజలింగప్ప హెచ్చరిక

"జాతి విద్రోహశక్తుల అరాజక చర్యలు కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు తప్పనిసరి"

చైనా అణ్వస్త్ర ప్రయోగాలు ప్రపంచ శాంతికి ప్రమాదకరమని

హైదరాబాదులో కాంగ్రెసు మహాసభ అధ్యక్షపీఠంనుంచి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

దేశ చరిత్ర క్లిష్టదశలో వున్నామని, రాజకీయ, ఇతర రంగాలలో సవాలును ఎదుర్కొనడానికి కాంగ్రెసు సంస్థ విద్యావంతులైన యువకులను ఆకర్షించే విధంగా పునరుజ్జీవ కృషిని కొనసాగించాలని కాంగ్రెసు నూతన అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ఉద్బోధించారు.

సమైక్యతకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుతెస్తున్న పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొనడానికి కాంగ్రెసుసంస్థ ఆత్మ పరిశీలనచేసుకొని సృజనాత్మక రీతిలో, కార్యవాద దృక్పథంతో నూతన శక్తి సంపదలతో వ్యవహరించాలని 71వ కాంగ్రెసు మహాసభలో అధ్యక్షోపన్యాసమిస్తూ ఆయన హెచ్చరించారు.

అతివాద కమూనిస్టులు పశ్చిమ బెంగాల్‌లో సహాయ నిరాకరణ ఉద్యమం పేరిట సాయుధ తిరుగుబాటుకు యత్నిస్తున్నారని, దేశం జాతీయ వ్యతిరేక, ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలను సహించబోదని ఆయన స్పష్టపరిచారు.

కొన్ని రాష్ట్రాలలోని ఐక్య సంఘటన ప్రభుత్వాలు "తీవ్ర అతివాద, మితవాద సిద్ధాంతాల" అవకాశవాద సమ్మేళనంగా రూపొందాయని, ఈ మంత్రివర్గాలు కాంగ్రెసు ప్రభుత్వాలకు సముచితమైన ప్రత్యామ్నాయంగా లేవని, రాజకీయ అస్థిరతతో పాటు పరిపాలనా యంత్రాంగం బలహీనపడడానికి కారణమైనాయని ఆయన విమర్శించారు.

"కాంగ్రెసు వాదులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి"

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేసిన ప్రసంగం పూర్తి పాఠాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

నా ఉపన్యాసం వినిపించేముందు, ఈ మహాసభ ఆహ్వానసంఘాన్ని అభినందించవలసి ఉన్నది. అత్యల్ప వ్యవధిలో వారు అన్ని ఏర్పాట్లు చేసి, మహాసభ జరగేందుకు వీలు కలిగించారు. ఈ మహాసభ మహారాష్ట్రలో కాంగ్రెస్‌వద్ద జరుగవలసి వుండినట్లు మీకు తెలుసు. కాని గత డిసెంబరు 11వ తేదిన ఆ ప్రాంతంలో మహోన్నత విధ్వంసకరమైన భూకంపం సంభవించింది. ప్రాణాలకు, ఆస్తులకు విశేష నష్టం కలిగింది. అందువల్ల మహాసభ అక్కడ జరిగే వీలు లేకపోయింది. మృతులు కుటుంబాలకు మన సానుభూతి. ఇంకా మైన కష్టనష్టాలకు గురి అయినవారికి మన సానుభూతి అందజేస్తున్నాము.

సమర్థవంతులైన వి. సి. సి. అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నాయకత్వం క్రింద ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం విషయోరితంగా వ్యవహరించి, చరిత్రాత్మకమైన ఈ హైదరాబాద్ నగరంలో మహాసభ జరిగేందుకు మూడే మూడు వారాల వ్యవధిలో అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. ఇందుకు వారికి హృదయపూర్వకమైన మన ధన్యవాదాలు చెబుతున్నాను. హైదరాబాద్ నగరం భిన్న సంస్కృతీ వాహినులకు బహుత్తరమైన సంగమ స్థానం.

గుడుతరమైన ఇరుకు, బాధ్యతలతో కూడిన భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నిర్వహించడమని ముందు నన్నుకోరారు. తి గడ స్వాతంత్ర్యసమర యోధులుగేసదులు, రాజనీతిజ్ఞులు, విద్వాంసులు, భావుకులు, పరిపాలనాదక్షులు మొదలగు మహామహులు ఈ సమున్నత పదవిని అలంకరించారు. దేశ ప్రజలకు నాయకత్వం వహించారు. ఈ విషయాన్ని మనస్సులో తలచుకున్నప్పుడు, ఏదో అల్పజ్ఞతాభావం, ఉన్మాదత నన్ను ఆవరిస్తున్నవి. ఈ పదవి ఇరుకు బాధ్యతలు స్వీకరించేందుకు నేను సముద్యుక్తుడ పుండినప్పటికి అందుకు ఒకటి విషయమే. వ్యక్తిగతంగా నాలోని లోపాలు మార్చుకోగలను. ప్రస్తుత పరిస్థితిలో బహుళంగా అంతర్యుద్ధపు వున్న జటిల సమస్యలు కూడా అందుకు కారణం. తాని, రెండు మూడు దశాబ్దాలుగా దేశం కలిసి పనిచేసిన మిత్రుల ఉత్తేజపరచడం వల్ల ఈ బాధ్యతా స్వీకరణకు నేను సమ్మతించవలసి వచ్చింది.

ఈ మిత్రులు అంతకన్నా ఎక్కువగా ప్రతి విధులు యీయవస్సంది నాయకుల చూపిన విశ్వాసంతో ధైర్యం తెచ్చుకొని అధ్యక్ష పదవిని చేపట్టాను. మీరు నన్ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నందువల్ల, గుడుతరమైన నా బాధ్యతలను నిర్వర్తించడంలో మీరు నాకు సంపూర్ణమైన సహకారం, మద్దతు, సలహాలు ఇవ్వగలరని గట్టిగా నమ్ముకున్నాను.

క్లిష్ట సమస్య

మన జాతి చరిత్రలోని ఒక క్లిష్ట సమయంలో మనం సమావేశమౌతున్నాం. మన మందరమూ కాంగ్రెసువాదులము. అందుకు మనం గర్వపడుకున్నాం. కాంగ్రెసుకు కూడా ఇది గడ్డు దశ. స్వాతంత్ర్యపోరాట తర్వాత గడిచిపోయిన 20 ఏండ్లలో మనం అనేక సమస్యలు నాశించాం. మన ఉన్నతి పెరిగినది. మన జాతీయాదాయం వృద్ధి అయినది. మన ప్రజలలో హెచ్చుమంది అక్షరాస్యులైనారు. పరిశ్రమలకు అవకాశాలు అవధరంగా ఏర్పరచినవి. మూడు కరువులు మరణాలు తగ్గుముఖం పట్టినవి. పరిగడు ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది. మన వ్యవసాయం క్రమక్రమంగా ఆధునిక రూపం దాల్చుతున్నది. మన పారిశ్రామిక వ్యవస్థ బహుముఖంగా విస్తరిస్తున్నది. ఇతర దేశాలతో, శక్తిసామర్థ్యాలతో, వస్తుసామగ్రితో మన పాయిస పోటీ మన పరిహద్దులను కాపాడుకొన్నాము. అయినప్పటికి దేశంలో అశాంతి నెలకొంగా. సలక్షణంగా లేదు. ఇప్పటికన్నా మనం ఎంతో ఆశ్వాసస్థితిలో ఉండి నప్పటికన్నా నేడు ఎక్కువ అసంతృప్తి అలముకొని ఉన్నది. దీనివల్ల కాంగ్రెసు స్వయంగా దెబ్బతిన్నది. కిందటి సార్వత్రిక ఎన్నికలు, మనం విరోధులను పూనుకొని ఆత్మపరిశీలన చేసుకోవలసిన అగత్యాన్ని అచ్చి పరిచినవి. మరొకపక్క మనం దేశ పరిస్థితులను సమీక్షించే ఎక్కడ తప్పుదోవ పట్టాలో తెలుసుకొని, ప్రజల్లో విశ్వాస పునరుద్ధరణకు, దారిద్ర్యం - నిరుద్యోగం - అవకాశాలు - పరిమితవ్యయాల పర్యవసానకు మనం జరుపుతున్న పోరాటంలో ఎక్కువ ప్రయోజనకరంగా పురోగమించడానికి, స్వాతంత్ర్య సముపార్జనానంతరం మన ప్రజలు వారి హక్కు ప్రకారం ఆశించే సంపూర్ణ, స్వేచ్ఛాయుత జీవనాన్ని వారికి సమకూర్చేందుకు అగిన పర్యవసాన కలపెట్టడం అవసరం.

గత 20ఏండ్లలో కాంగ్రెసు కేంద్రంలో, రాష్ట్రాలలో అధికారం వహించింది. దేశం పురోగమించడానికి, ఆర్థిక, సాంఘిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధనకు ఇది పక్కచ్చిగా వీలు కలిగించింది. కేవలం మనం చేసిన కృషి. మన విల్ల ప్రజలకు గల గొప్పదనమే కారణమనేగాక, భారతదేశ రాజకీయాలలో మన వార్టీ ఒక్కటే పేరుకు తగినట్లు సుసంఘటితమైన పార్టీ కావడంవల్ల, మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలలో అనుపమానమైన మెజారిటీ

(మిగతా 4వ పేజీలో)

ఏ. ఐ. సి. సి వేదికపై ప్రధాని ఇందిరతో ముచ్చటిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య

"త్యాగ, సేవ భావాలే కాంగ్రెసుకు జీవనాడులు"

రాజకీయ తీర్మానం ప్రతిపాదిస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 10 —

కాంగ్రెసువాదులు తరిగి త్యాగ, సేవాభావాలను తమలో ప్రతిష్ఠించుకోవాలని నేడు కాంగ్రెసు మహాసభలో రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధించారు.

మతతత్వ రహిత స్వతంత్ర జాతీయ వేదిక కాంగ్రెసు ఒక్కటే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలదని ఆయన వాక్రుచ్చారు.

జాతీయ ఎన్నికల ప్రకారం అధికారం కోల్పోవడం ప్రజలను సేవచేసే అవకాశాలు కాంగ్రెసులో ఎక్కువ కలిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి బదులు ఈపార్టీలు కాంగ్రెసును, కేంద్రాన్ని విమర్శించడానికి ప్రయత్నిస్తున్నవని ఆయన విమర్శించారు.

ఈ పుస్తకంలోనే పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలపార్టీలు మిశ్రమ ప్రభుత్వాలలో చేరినవి. అయితే వాటిలో అంతరంగంగా వున్న వైషమ్యాలవల్ల అవి ఇప్పుడు ఒకదాని వెనుకొకటి అవుతున్నవని ఆయన చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల పతనానికి

(మిగతా 8వ పేజీలో)

వర్కింగ్ కమిటీకి అధికారవర్గం గెలుపు

గుప్త, రామ్‌సుభగ్‌సింగ్, సుబ్రహ్మణ్యం, సుఖాడియా, సాదిక్ అలీ ప్రభృతుల ఎన్నిక

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

అధికారవర్గం అభ్యర్థులుగా నిలబడిన ఏడుగురు నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి ఎన్నికయ్యారు.

ఎన్నికయినవారు: శ్రీ సి. బి. గుప్త, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, శ్రీ సాదిక్ అలీ, శ్రీ వి. సి. నాయుడు, శ్రీ హితేంద్ర దేశాయి.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో ఎన్నిక ద్వారా భర్తీ చేయవలసిన ఏడు స్థానాలకు నేడు జరిగిన పోలింగ్‌లో హెచ్చుమంది ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్నికలలో మొత్తం 558 మంది ప్రతినిధులలో 518 మంది ఓటు చేశారు. లోగడ ఎన్నికలలో మొత్తం పోలయిన ఓట్ల సంఖ్య 400 కు మించలేదు. తీవ్రపోరాటం జరగడం దృష్ట్యా హెచ్చుమంది ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఓటింగ్ నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది.

రామ్‌సుభగ్‌సింగ్‌కు అత్యధికమైన ఓట్లు

ఎన్నికైన సభ్యులలో డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్‌కు అత్యధికంగా ఓట్లు వచ్చినవి.

ఓట్ల వివరాలు: శ్రీ రామ్‌సుభగ్‌సింగ్ (469) శ్రీ సి. బి. గుప్తా (461) శ్రీ సాదిక్ అలీ (450), హితేంద్ర దేశాయి (439), శ్రీ పి. సుబ్రహ్మణ్యం (420) మోహన్ లాల్ సుఖాడియా (423), శ్రీ వి. సి. నాయుడు (427).

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయలకు వరసగా 203, 179 ఓట్లు వచ్చినవి. అయితే వారికి వచ్చిన ఓట్ల వివరాలను అధికారికంగా ప్రకటించలేదు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మిగిలిన 13 స్థానాలకు త్వరలో నామినేట్ చేశారు.

దాదాపు 524 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా మూడు ఓట్లు చెల్లలేదు.

అత్యధిక ఓట్లతో గెలిచిన డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ సి. బి. గుప్తాలను వారి మిత్రులు అభినందించారు.

పార్టీ కార్యవర్గంలో మూడింట ఒకవంతు స్థానాలకు ఎన్నికలు జరగడం ఇది మూడవ వారి. ఏడు స్థానాలకు ఎన్నికలు జరగాలని నిర్ణయంగా కొన్ని తర్వాత 1961లో రాజమండ్రి సమావేశంలో, 1964 లో తిరువనంతపురంలో ఎన్నికలు జరిగినవి.

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ సుఖాడియా, శ్రీ సాదిక్ అలీలు కార్యవర్గానికి రెండవ పర్యాయం ఎన్నికైనారు. ప్రతికార వల్ల సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరౌతున్న మిగిలిన నలుగురు మొట్టమొదటిసారిగా కార్యవర్గానికి ఎన్నికైనారు.

శ్రీ మోహన్ ధారియా వ్యాఖ్య

శ్రీ మిశ్రా, శ్రీ మాలవీయలకు అన్ని

(మిగతా 8వ పేజీలో

"స్వాతంత్ర్యోద్యమంనాటి ఉత్తేజంతో దేశసేవలో పాల్గొనండి"

ఆంధ్ర ప్రజానీకానికి ప్రధాని ఇందిర ఉద్బోధ

కాంగ్రెసు మహాసభ మొదటిరోజు విశేషాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

స్వాతంత్ర్యోద్యమంనాటి ఉత్సాహ తేజాలతో దేశ సమస్యల పరిష్కారానికి నడుం కిటపలసిందిగా ప్రధాని ఇందిరా గాంధి ఆంధ్ర ప్రజానీకానికి ప్రత్యేకంగా చేసిన ఉద్బోధతో కాంగ్రెసు మహాసభ మొదటి రోజు సమావేశం నేడు ముగిసింది.

కాంగ్రెసు మహాసభ బహిరంగ సమావేశంలో నేడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌చే ప్రతిపాదింపబడిన, మధ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిచే బలపరచబడిన రాజకీయ తీర్మానాన్ని గురించి చర్చ జరిగింది.

శ్రీ పాటిల్ చర్చను ముగిస్తూ, వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలను "కలగాపులగంగా వర్ణించారు. దేశాన్ని లక్ష్యశూన్యంగా కాంగ్రెసే తీసుకు వెళ్ళగలదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ రాజకీయ తీర్మానం పై హిందీలో ప్రసంగిస్తున్నప్పుడు ప్రేక్షకులు చాలా మందికి అర్థంకాక వెళ్ళిపోయారు. కొందరు ప్రధాని ఉపన్యాసాన్ని వినాలని తమ స్థానాలలోనే కూర్చున్నారు.

తరువాత శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజకీయ తీర్మానంపై తెలుగులో మాట్లాడినప్పుడుగాని అసలు ఏమి జరిగింది ప్రేక్షకులకు అర్థం కాలేదు.

ప్రధాని ఇందిర తమ ప్రసంగ ప్రారంభంలో కొన్నిమాటలు తెలుగులో మాట్లాడారు. అమె స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రుల పాత్రను ప్రస్తావించి, భవిష్యత్తుకు కూడా అనాటి ఉత్సాహంతో తేజంతో దేశసేవలో పాల్గొనాలని ఉద్బోధించారు. ప్రధాని తన ప్రసంగం ముగిసిందగా సభ ప్రేక్షకులలో చాలామంది బయటికి వచ్చి పోయారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెక్కుమంది నాయకులు వచ్చి పుస్తకాలు అధికంగా సభలు వదిలిపెట్టి వెళ్ళిపోవడం మర్యాద కాదని అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం పెద్దగా బందలించినా ప్రయోజనం కన్పించలేదు.

రేపు కూడా బహిరంగ సమావేశాన్ని లాల్‌బహదూర్ స్టేడియంలో జరపాలని మొదట అనుకున్నారు గాని ఈ రోజున పెద్దగా జనం రానందువల్ల రేపు బహిరంగ సమావేశాన్ని విజయ విద్యాలయ పెండాల్‌లో ఉదయం 9.30 గంటలకు జరపాలని నిర్ణయించబడింది.

కాంతి, ప్రేమ ద్వారాలవద్ద చాలా గందరగోళం ఏర్పడింది. వలంటీర్లు వెలిగేట్లను, చేశారు.

దొంగల పంట పండిన కాంగ్రెసు మహాసభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

71వ కాంగ్రెసు మహాసభ జరుగుతున్న లాల్‌బహదూర్ నగర్‌లో నేడుదొంగలకు నేడు పంట పండింది.

కనీసం అయిదారుగురు ప్రతినిధుల జేబులు కాళీ చేయబడినట్లు వారు పెద్ద మొత్తాలను కోల్పోయినట్లు చెప్పబడుతున్నవి.

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురానికి చెందిన ఒక వృద్ధ కాంగ్రెసువాది శ్రీ పులిపాక సత్యనారాయణ నాలుగు వందల రూపాయలు పొగొట్టుకున్నారు. అయిన వేరొక సమీపంలో కూర్చొని వుండగానే ఆయన జేబును కొల్లగొట్టారు.

ఆయన దాదాపు కన్నీటిని నింపుకొని ఏమిచేయగలరు. ఎవరికి చెప్పుకొనాలో కూడా తెలియని పరిస్థితికి లోనయ్యారు.

అయిన వ్యక్తితో ప్రతినిధుల వద్దకు వెళ్ళారు. అయితే స్వయంగా దొంగలు వారికి గురిఅయిన వ్యక్తికా ప్రతినిధులు. సానుభూతి చెప్పడంతప్ప ఏమీ చేయలేకపోయారు.

జాను ఈ దిక్కులో భద్రపరచిన పెళ్ళి శ్రీ రామచంద్రునికి కానుకలు నమర్పించదలచుకొన్నానని. అనేకంతో కాపీ మొత్తాన్ని చెంతపుంచుకొన్నానని శ్రీ సత్యనారాయణ అన్నారు.

గత రాత్రి కొంతసేపు కలిగిన గందరగోళం వుంచే ఒక మహిళా ప్రతినిధి నూటి కేసు నుంచికొన్నవీరలు,నగదుదొంగిలించారు.

అత్యయిక స్థితి తొలగింపు

రాష్ట్రపతి ఉత్తరువు

న్యూఢిల్లీ, జనవరి 10 — 1962 అక్టోబరులో చైనా దురాక్రమణ జరిగినప్పుడు దేశంలో ప్రకటించిన అత్యయిక స్థితిని తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తరువు జారీ చేశారు.

1968 జనవరి 11 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ ఏకాదశి
ఏకాదశి : మ॥ 4.20 కృత్తిక : సా॥ 6.50
వర్జ్యం : ఉ॥ 7.15 వరకు

1968 జనవరి 12 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ ద్వాదశి
ద్వాదశి : సా॥ 6.18 రోహిణి : రా॥ 9.15
వర్జ్యం : మ॥ 12.28 నుంచి 2.12 వరకు
దు॥ తె॥ 3.31 ,, 5.15 ,,

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పార్లమెంటరీ బోర్డు నిరయం

రెండు నెలలకు పైగా తటపటాయించి చివరకు పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరడానికి పార్లమెంటరీ బోర్డు అనుమతి ఇచ్చింది. దీనితో బెంగాల్ రాజకీయాలు మరొక మలుపు మట్టంలో ప్రవేశించనున్నాయి.

ఇది సంతోషపూర్వకమైన నిర్ణయం కాదు. కడచిన ఎన్నికల ఫలితంగా కాంగ్రెసు మిగిలిన వాటికంటె పెద్ద పార్టీగా గెలుపొందినప్పటికీ, అది అల్పసంఖ్యాక పక్షంగానే మిగిలిపోయింది. మైనారిటీ పార్టీగా వున్న చోట్ల ఇతర పక్షాలతో కలిసి ప్రభుత్వాలను ఏర్పరచరాదని కాంగ్రెసు నిర్ణయించుకుంది. ఈ నిర్ణయం ప్రకారమే అది పెక్కు రాష్ట్రాలలో ప్రతిపక్షంగా వుంటున్నది.

ఇప్పుడు జరిగిన నిర్ణయం పూర్వపుదానికి విరుద్ధమేనన్నక తప్పదు. అయితే, తనకై తాను ప్రభుత్వాన్ని స్థాపించడానికి కాంగ్రెసు పందుకు రాలేదనుకోండి. ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ తరఫున శ్రీ పి. సి. ఘోష్ స్థాపించిన ప్రభుత్వంలోనే అది చేరనున్నది. అయినా అది ప్రభుత్వ బాధ్యతలను స్వీకరించడమే కదా?

పశ్చిమ బెంగాల్‌లోని ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈ నిర్ణయం అనివార్యమైంది. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసింది గవర్నరైనప్పటికి ఈ సంఘటనతో కేంద్రానికి, కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెసుకు పరోక్షంగానైనా సంబంధం లేకపోలేదు. ఫ్రంట్ ప్రభుత్వం తర్వాత అధికారానికి వచ్చిన ఘోష్ ప్రభుత్వాన్ని కాంగ్రెసు ఇంతవరకు సమర్థించడం మాత్రమే చేస్తున్నది. ఘోష్ మంత్రివర్గం రాజ్యాంగబద్ధంగా కొనసాగడానికి ఈ సమర్థన చాలును. అయినప్పటికి ఘోష్ మంత్రివర్గం మైనారిటీ ప్రభుత్వమని ప్రతిపక్షాలు ప్రచారం చేయడానికి అవకాశం కల్పించినట్లే అవుతున్నది. ఘోష్ మంత్రివర్గానికి ఒక విధంగా తాను బాధ్యత వహిస్తూ, మరొక విధంగా అధికార బాధ్యతలను తనకు లేకుండా కాంగ్రెసు చేసుకున్నదని ఒక ప్రబల విమర్శ వినబడుతున్నది. ఈ పరిస్థితులలో అధికార బాధ్యతలకు దూరంగా కాంగ్రెసు పార్టీ ఎంతో కాలం తప్పుకు తిరగడం అసాధ్యం.

అందుచేత మొన్న లాల్‌బహదూర్ నగర్‌లో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయం దాదాపుగా అనివార్యమైంది. దీనివల్ల పశ్చిమ బెంగాల్‌లో మరొక మిశ్రమ ప్రభుత్వం ఏర్పడనున్నది. కాని, దీనికి, దేశంలోని మిగిలిన మిశ్రమ ప్రభుత్వాలకు ఒక భేదం వున్నది. బెంగాల్‌లో ఏర్పడనున్నది ఇంచుమించుగా ఒకే ఆర్థిక, రాజకీయాశయాలు, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కలిగిన పార్టీల ప్రభుత్వం. మిగిలిన చోటలలె, లేదా పూర్వపు ఫ్రంట్ ప్రభుత్వంవలె విభిన్న, విరుద్ధ ధోరణులు కలిగిన పార్టీల కలయికతో ఏర్పడుతున్న ప్రభుత్వం కాదు. కనుక, అది సక్రమంగా కొనసాగడానికి అవకాశం వున్నది.

పోతే, సుమారొక ఏడాది తర్వాత బెంగాల్‌లో ప్రభుత్వాధికారాన్ని చేపట్టనున్న కాంగ్రెసు ముందు తన ఇటీవలి తాను చక్కదిద్దుకోవాలి. దానిలోని పరస్పర విరోధాలు అవధ్యరచ్చకొక్కాయి. అడ్‌హాక్ కమిటీ ఉదంతం ఒక ప్రహసనంవలె తయారైంది. బెంగాల్ కాంగ్రెసులో ఇప్పటికీ వర్గతత్వం కొనసాగుతున్నది. కాగా, తిరిగి అధికారం చేపట్టిన తర్వాత, ఇటీవల పెక్కు రాష్ట్రాలలో ఒక దాడ్యంగా పరిణమించిన "ఫ్లోర్ క్రాసింగ్స్" తన విషయంలో కూడా జరగకుండా బెంగాల్ కాంగ్రెసు జాగ్రత్తపడాలి.

దీనికంటె, శాసనసభను సమావేశపరచే పెద్ద సమస్య ఒకటి ఇంకా మిగిలేవుంది. కాంగ్రెసు ఘోష్ మంత్రివర్గంలో చేరిడంతో ఈ సమస్య పరిష్కారోన్ముఖం కాగలదా?

ప్రజాస్వామ్య రక్షణలో కాంగ్రెసు బాధ్యతలు

ఆహ్వానసంఘాధ్యక్షుడుగా కాకాని వివరణ

కాంగ్రెసు మహాసభ ప్రతినిధులకు స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

సుస్థిర ప్రజాస్వామ్య వ్యవస్థ స్థాపన బాధ్యత కాంగ్రెసు పట్టపై వున్నదని 71వ కాంగ్రెసు మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం నేడు పేర్కొన్నారు.

కాంగ్రెసులోని విభేదాలవల్లనే కడచిన ఎన్నికలలో కాంగ్రెసు కొన్ని రాష్ట్రాలలో ఓటమికి కారణమయినదని శ్రీ కాకాని వెంకటరత్నం 71 వ కాంగ్రెసు మహాసభ ప్రతినిధులకు, నాయకులకు స్వాగతం చెబుతూ తెలిపారు.

శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తు ఇంకా ఇలా అన్నారు:

"జీవనవాహినియైన నదీమతల్లిని పోలిన మన ప్రియతమ కాంగ్రెసు సంస్థకు-వ్రతమగు దసరాండాలి. కాంగ్రెసు మహాసంస్థ నేడిక్కడ మూర్తీభవించి, మహత్తర స్ఫూర్తి నిస్తున్న శుభసమయంలో, సౌర్యాన్ని చేబడుతున్న మాన్యులు శ్రీ విజలింగప్పగారికి, భారత ప్రభుత్వకర్తధారిణి శ్రీమతి ఇందిరాగాంధీగారికి మా హార్దిక స్వాగతం.

"అగ్రగణ్యుడి చెందిన నాయక మాన్యులకు, ప్రదేశ్ కాంగ్రెసు అధినేతలకు, పరిషత్ సభ్యులైన ప్రముఖులకూ, అహూతులకు సుస్వాగతం.

"కాంగ్రెసు మహాసభలు ఆంధ్ర ప్రదేశ్‌లో భాగ్యనగరంలో, చరిత్ర ప్రసిద్ధమైన పతపై దానంలో నిర్వహించడంలో ఎంతో ఔచిత్యం ఉంది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన అనంతరం జాతీయత నెహ్రూ ఇక్కడనే విజయకేతనం పూరించారు. వల్లభాయిపటేల్, అజాత శత్రువు రాజేంద్రప్రసాద్ యిదే మైదానంలో బ్రహ్మాండమైన బహిరంగసభలో జాతి సిద్ధి కింద ప్రసంగించారు. నవభారత సమాజమైన నిండుమనుషులతో, ఆంధ్రజాతిని ఆదరించి ఆంధ్రప్రజా హృదయంలో శాశ్వత స్థానం ఆలంకరించిన లాల్‌బహదూర్ దివ్యస్మృతిని చిరస్మరణీయంచేసిన స్థేడియం నిలిచిన్న స్థానంయిది.

శతాబ్దాల స్నేహ సంబంధాలు

ఈ మహాసంస్థ సౌర్యాన్ని స్వీకరించిన శ్రీ విజలింగప్ప ఆంధ్రప్రజలకు పొదుగింటివారు, భౌగోళికంగానేగాక, అంధ్రులకు, కర్ణాటులకు, శతాబ్దాలనుంచి వస్తున్న హిత, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. అష్టదిగ్గజాలనైన మహాదాంధ్ర కవులను అందరి మెప్పించింది. ఆంధ్రవాహిత్య చరిత్రలో స్వర్ణయుగం సృష్టించిన కర్ణాట తత్కవి శ్రీ కృష్ణదేవరాయల కాలంలో భాగ్యసీమగా భాసించింది రాయల సీమ.

సభా ప్రాంగణం

స్వర్గీయ ప్రధాని దివ్య స్మృతికి నివాళిగా ఆంధ్రజాతి సమర్పించిన సభా ప్రాంగణం "లాల్‌బహదూర్ నగర్"గా నామకరణం. తెలుగు సీమ గత చరిత్రను స్ఫురణకు తెచ్చే అపూర్వ ఆంధ్ర శిల్ప కళావైభవంతో తీర్చి దిద్దిన ముఖద్వారాలు, వాటి విన్నాణపు విద్యుల్లతలు, మధుర స్మృతులతో మీ మనస్సీమలో భాసింప గలవని భావిస్తున్నాము.

కళాఖండాలు - మహాపురుషులు సంస్మరణ

తుపాకి గుండును నిండు గుండెను ఎదురిచ్చి, పరపాలకులకు సింహ స్వప్నంగా, మేరు నగధీరుడుగా, సాటిలేని మేటి నాయకుడుగా, మూర్తీభవించిన ఆంధ్రత్వానికి చిహ్నంగా, భారత రాజకీయ ఆకాశంలో విరాజిల్లే ధ్రువతార ఆంధ్రకేసరి దివ్యస్మృతికి అంకితం అయిన ముఖద్వారం అది.

"ఎనలేని విశరణ, విధేయమైన దాసికలత మూర్తీభవించిన మహామనీషి. "కళాప్రపూర్ణ" కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, అతిశయోక్తుల పొంతలోనివి నిత్య తపస్వి, మహాత్ముని హృదయకుహరంనుంచి "విశ్వదాత!" అని పిలిపించుకున్న దానశీలుడు, దేశోద్ధారకుని దివ్యస్మృతికి అంకితం అయిన ద్వారం కాకతీయుల శిల్పసంపదను సంతరించుకుంది.

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆంధ్ర రత్నమే కాదు, విశ్వభారత రత్న దీపం. గుంటూరు సీమను మార్గదర్శకం. ఆంధ్రుల ఉద్వేగం, భారతీయ సంస్కృతిలో అంతర్వాహినిగా తొణికిసలాడే ఔన్నత్యం, ధీరత్వం, అపార పాండిత్యం, ముగ్ధమోహన సంగీత ప్రతిభ మూర్తీభవించిన ప్రజ్ఞాధురీణుడు "ఆంధ్రరత్న" దివ్యస్మృతి! అమరావతి శిల్ప ప్రాభవం ప్రతిబింబించే ద్వారం అంకితం అయింది.

ఒక వున్నత ఆదర్శంలో భాసించి, ఉత్తమ లక్ష్యాన్ని కాంక్షించి, దేశానికి దేహం దారపోసి, ఆదర్శంకోసం ఆత్మాహుతి అయిన "అమరజీవి" పొట్టి శ్రీరాములు దివ్యస్మృతికి అంకితం అయిన ద్వారం విజయనగర సామ్రాజ్యకాలపు శిల్ప వైభవంతో విరాజిల్లుతుంది.

ఎన్నికల పరిణామం

"ఆసేతు హిమాచల పర్యంతం రాజ్యాధికారాన్ని రెండుదశాబ్దాలపాటు అవిచ్ఛిన్నంగా నిర్వహించిన కాంగ్రెసు స్థానంలో అనేక రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ పరిణామం కాంగ్రెసు భవిష్యత్తుకు భద్రత చేకూర్చకపోయినా, ప్రజాస్వామ్యానికి దారితీయకముందే విరోధించాలి. ఉన్నత ఆదర్శాలూ, ఉత్తమ సంప్రదాయాలూ దేశభవిష్యత్తును తీర్చిదిద్దాలి. జాతి హృదయంలో ప్రజాస్వామిక విలువలు ఎటి స్థానం వహిస్తాయో, ఈ పవిత్రధర్మబిర్యహణకు కాంగ్రెసు పునరంకితం కావాలి.

అప్పటివరకూ మహాసభలు దిగ్విజయంగా నిర్వహించే బృహత్తర కార్యభారాన్ని ఆంధ్రజాతి స్వీకరించింది. అతిథి సత్కారానికి ఆంధ్రజాతిది పెట్టిందిపేరు. అతిథి మర్యాదలలో ఆంధ్రులు ఉదుకొడమేమో గాని వెనుకాడడ మేరుగరు. ఆ కారణంగానే పక్షిరోజుల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్‌లో ఈ మహాసభలు ఉన్నత స్థాయిలో నిర్వహించేందుకు సమర్థులు బ్రహ్మానందరెడ్డిగారు, పిండైన తెలుగు బిడ్డ కాబట్టి.

ఎన్ని చేసినా లోపాలు మరెన్నో ఉండవచ్చు. సౌజన్యంతో పీటిని మన్నించండి. చరిత్రాత్మకమైన నిర్ణయాలు చేయగల ఈ మహాసభలు ఆయుష్మంతం కావాలని కాంక్షిస్తూ, ఆహ్వాన సంఘం తరఫున తమకు మరొకసారి స్వాగతం సమర్పిస్తున్నాను."

జి. ప్రకాశ్ తో షేక్ అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ, జనవరి 10— షేక్ అబ్దుల్లా మధ్యాహ్నం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

ఈ సమావేశంలో పీర్జాదా అప్జల్ బేగ్, శ్రీ శివరావు, శ్రీ జె. జె. సింగ్ గారలుకూడ పాల్గొన్నారు.

ప్రెసిడెంట్ టిటో

రావల్పిండి, జనవరి 10— యుగోస్లావియా ప్రెసిడెంటు టిటో నేడు రావల్పిండి వచ్చారు. ఆయన పాకిస్తాన్‌లో వారంరోజుల పాటు పర్యటిస్తారు.

కాంగ్రెసువాదుల ఆత్మ పరిశీలన

శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10.

కాంగ్రెసువాదులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని శ్రీ విజలింగప్ప నేడు పిలుపు నిచ్చారు.

ఎ. ఐ. సి. సి సమావేశం ముగింపు సందర్భంలో శ్రీ విజలింగప్ప మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయగల సంస్థ కాంగ్రెసు ఒక్కటే నని అన్నారు. ఎ. ఐ. సి సి ప్రత్యేక సమావేశం నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు సమాప్తమయింది.

తాష్కెంట్ ప్రకటన పట్ల ఇండియా విశ్వాసం

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 10— తాష్కెంట్ ప్రకటనకు అనుగుణంగా పాకిస్తాన్‌తో సత్సంబంధాలను పునరుద్ధరించుకోవాలని ఇండియా అభిమతమైనట్టు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నే డిక్కడ పునరుద్ఘాటించారు.

తాష్కెంట్ ప్రకటన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో పంపిన ఒక సందేశంలో "ఇండియా, పాకిస్తాన్ మధ్య మైత్రీపూరిత సుహృద్భావ సంబంధాలను పునరుద్ధరించడానికి తాష్కెంట్ ప్రకటనను అమలు పరచడమే మార్గమని" తాము విశ్వసిస్తున్నట్టు చెప్పారు.

ఇండియాలో అధ్యక్ష పద్ధతి పరిపాలన ప్రవేశపెట్టే సమస్య

-శ్రీ మురార్జీదేశాయ్ తీవ్ర వైముఖ్యం

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

ఇండియాలో అధ్యక్ష పద్ధతి ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్యానికి తీవ్రహానికరమని, అటి పద్ధతి చివరకు నియంతృత్వానికి దారితీయగలదని ఉపప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నే డిక్కడ ఎ. ఐ. సి. సి. లో మాట్లాడుతూ చెప్పారు.

ఇండియాలో కాబినెట్ పద్ధతి ప్రభుత్వం స్థానే ప్రెసిడెంటు పద్ధతి ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టడం వాంఛనీయమా అనే విషయాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని సూచిస్తూ శ్రీ సి. వెంకటసుబ్బయ్య ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఉపప్రధానమంత్రి పై విధంగా అన్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య తదుపరి తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

తీర్మానంపై మాట్లాడిన అరడజనుమంది సభ్యులలో ఎక్కువ భాగం దానిని సమర్థించినప్పటికి వర్కింగ్ కమిటీ తరఫున దర్బారీ తోక్కం చేసుకుంటూ శ్రీ మురార్జీ దాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రోగం కంటె దాని చికిత్స చాలా విస్తృతంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం అమలులోఉన్న కాబినెట్ పద్ధతి (పార్లమెంటరీ పద్ధతి) మొత్తంమీద సంతృప్తికరంగానే పనిచేస్తున్నదని అది రోజురోజుకు తన లోపాలను సవరించుకొంటున్నదని ఆయన అన్నారు. దేశాన్ని తిరోగమనం వైపుకు నట్టించే ఎట్టి తర్కమను మనం తీసుకోకూడదని ఆయన అన్నారు.

మన రాజ్యాంగ నిర్మాతలు ఇతర దేశాలలో అనుభవాలు వున్న ఎన్నిక ప్రభుత్వ పద్ధతులను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం మన దేశ పరిస్థితులకు ప్రజల మనస్తత్వానికి ప్రజాస్వామ్య పద్ధతి అనుగుణంగా ఉండగలదని భావించారని శ్రీ దేశాయ్ అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంకంటే ప్రెసిడెంటు పద్ధతి పాలనలోగాని అదనపు లాభమేమిటో తిరా నాన్ని ప్రవేశపెట్టిన శ్రీ వెంకటసుబ్బయ్య వివరించలేదని శ్రీ దేశాయ్ అన్నారు.

ఈ విషయాలన్నిటినీ పరిశీలించకుండా ప్రెసిడెంటు పద్ధతి పాలనను ప్రవేశపెట్టాలనే తీర్మానాన్ని ఆమోదించాలని వారు కోరుతున్నారంటే ఒక్కసారిగా అంధకారంలోకి ఎగిరి దూకుతున్నట్టు కాగలదని ఆయన అన్నారు.

ఈ రోజుటి ప్రతిపక్షాలు మిశ్రమ ప్రభుత్వాలను నెలకొల్పిన రాష్ట్రాలలో పరిపాలన పాడవాన్ని పన్నగల చేసినవని ఆయన పేర్కొన్నారు.

తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించిన సభ్యులలో శ్రీ శ్యామ్‌లాల్ శ్రీ రామ్ భోజ్ శ్రీ రామశేఖర్, శ్రీ పి. వి. ఎల్. నారాయణ వున్నారు.

గుండె మార్పిడి పొందిన రోగి మృతి

న్యూయార్క్, జనవరి 10— గుండె మార్పిడి పొందిన రోగి లూయీ బ్లాక్ నేటి ఉదయం మరణించాడు. ఒక న్యూయార్క్ ఆసుపత్రిలో ఈయనకు ఒక శ్రీ గుండెను అమర్చారు. అది జరిగిన ఎనిమిదిన్నర గంటల తర్వాత ఆయన మృతిచెందాడు. బ్లాక్ వయస్సు 57 సంవత్సరాలు.

కొత్త గుండెకుగల "పంపింగ్" శక్తి తక్కువకావడంవల్లనే బ్లాక్ మరణించాడని, అతనికి చిరకాలంగాగల హృద్రోగం వల్ల ఊపిరితిత్తులు కూడా పనిగా లేవని, అందువల్ల అతడు మరణించాడని, ఈ సంఘటన మంచి జాడనోన్నో కొత్త విషయాలను నేర్పుకున్నామని శస్త్ర చికిత్సా నిపుణులు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

"ఏడాదిలోగ కాంగ్రెసేతర ప్రభుత్వాల పతనం"

ఎ. ఐ. సి. సి. సమావేశం ముగింపు సందర్భంలో శ్రీ ఎస్. నిజలింగప్ప జోస్యం

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 10—

దేశంలోని ప్రస్తుత ప్రభుత్వాలన్నీ సంవత్సరంలోపుగా పతనంకాగలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు జోస్యం చెప్పారు.

ఎ. ఐ. సి. సి. ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ పెక్కు రాజకీయ పక్షాలతో కూడిన ప్రస్తుత ప్రభుత్వాలు కాంతి, భద్రతలను కాపాడడంలో కూడా విఫలమైనవని ఆయన అన్నారు. అవి ఎక్కువకాలం మనగలవని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

అదే సమయంలో కాంగ్రెసు వాదులు కూడా జాగరూకతతో వ్యవహరించాలని, తమ బలహీనతలను పద్దుకొనికలోయిన పక్షంలో సంస్థ ఛిన్నాభిన్నం కాగలదని శ్రీ నిజలింగప్ప హెచ్చరించారు.

కాంగ్రెసు సంస్థను పటిష్టంచేయడానికి ఒక కమిటీని నియమించాలని తాను నిర్ణయించినట్టు కూడా శ్రీ నిజలింగప్ప వెల్లడించారు.

ఆ సంఘం ఒకటి రెండు మాసాలలో తన పనిని పూర్తి చేయవలసివుంటుందని కూడా శ్రీ నిజలింగప్ప వెల్లడించారు.

నిన్న ఆమోదించిన రాజకీయ తీర్మానం చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. పత్రికలు ఇచ్చిన సందేశంతో మాట్లాడినా చర్చ క్రమబద్ధతలో జరిగినదని ఆయన అన్నారు.

మంచి నిర్ణయాలు తీసుకొన్నంత మాత్రాన సరిపోదని ఆయన చెప్పారు. పెక్కు సవాళ్ళను ఎదుర్కొంటున్న దృష్ట్యా కాంగ్రెసువాదులు ఆత్మపరిశీలన చేసుకొనాలని ఆయన చెప్పారు.

ప్రతి కార్యకర్త తాను పనిచేసే ప్రదేశం వరకు సేవ చేస్తున్నానన్న విషయాన్ని గురించి ఆలోచించాలని ఆయన ఉద్బోధించారు.

నిన్నటి సమావేశంలో దేశ ఆర్థిక పరిస్థితి గురించి శ్రీ దేశాయ్ దక్కుగా వివరించారని శ్రీ నిజలింగప్ప చెప్పారు. ఈ సమస్యపై తీర్మానం లేనప్పటికి తమ అభిప్రాయాలకు వెలుబుచ్చడానికి పత్యేకం తగిన అవకాశం ఇవ్వడం జరిగినదని ఆయన అన్నారు.

వ్యవధి లేనందువల్ల ఎ. ఐ. సి. సి. పర్యింతలని అనధికార తీర్మానాలను గురించి వర్కింగ్ కమిటీ జాగరూకతతో పరిశీలించగలదని ఆయన అన్నారు.

అనధికార తీర్మానంలో అమూల్యమైన మాటలు చాలా కలవని, అవి సంస్థ విషయంలో అతి ముఖ్యమైనవని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కాంగ్రెసు వాదులు తగినంత కృషి చేయడం లేదన్న విషయాన్ని గ్రహించి, మరింత కృషి చేయడానికి యత్నించాలని ఆయన మాటించారు.

కాంగ్రెసు మాత్రమే ప్రజల సంక్షేమానికి తన కార్యక్రమాలను చేపట్టగలదని ఆయన అన్నారు.

కొన్ని ప్రాంతాలలో అధికారంలోకి వచ్చిన చిన్న, చిన్న వర్గాలు ప్రజల అవసరాలను తీర్చ జాలవని ఆయన ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు కృతజ్ఞతలు

కాంగ్రెసు మహాసభకు ప్రహ్మాండగా ఏర్పాట్లు చేసినందుకు ప్రతినిధులు తరఫున ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి శ్రీ బాగన్నఅల్వా (మైసూర్) కృతజ్ఞతలు తెలిపారు.

ఉదయభానుడు : అస్తమించే రవి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

లాల్‌బహదూర్‌నగర్, జనవరి10—

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఉదయభానుడని, శ్రీ కామరాజ్ అస్తమించే రవి అని కేంద్ర మాజీమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు అభివర్ణించారు.

ఏ. ఐ. సి. సి. సర్వసభ్య సమావేశంలో శ్రీ కామరాజ్, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ టీ తీసుకొంటున్న సందర్భంలో దాదాపు 50 మంది వక్తలు ప్రతిపక్షాలవారిని చుట్టుముట్టి కామరాజ్‌తో ఇష్టాగోష్ఠి జరుపుతున్న సమయంలో శ్రీ కృష్ణమాచారి వెళ్ళారు.

"సంధ్య సూర్యుడితో సంభాషణ లేమిటి, అటు వెడితే అతడయభానుని కాంతి పుంజాలలో మిరుమిట్లు గొలిపేటట్టు" అని శ్రీ కృష్ణమాచారిఅన్నారు.

ఒక విలేకరి: శ్రీ కామరాజ్ రాజకీయాలలో అధికారంలో లేకున్నా ఆయన మాటలకు ప్రాధాన్యం వుంటుంది.

శ్రీ కృష్ణమాచారి: అధికారంలో వుంటేనే అత్యంత ప్రాధాన్యం.

మరొక విలేకరి: మేము అధికారంలో వున్నవారిని అశ్రయించి తిరిగే రాజకీయ నాయకులము కాదు గదా.

శ్రీ కృష్ణమాచారి: మీరువారిమీదనే ఆధారపడుతున్నారుగా.

విలేకరి: కావచ్చుకాని నాయకుల మాదిరికాదు, తిడవుంది.

అంతకు ముందు శ్రీ కామరాజ్ పత్రికల వారి ప్రశ్నలకు సమాధానాలు యిచ్చారు.

కాంగ్రెసు పార్టీ మాటలకు, వారి ప్రభుత్వాల చేతలకు పొంతన లేకుండా వుంటున్న పద్ధతిని ఒక విలేకరి ప్రస్తావించగా, అగ్ర నాయకులలో విభాయితీ పెరగాలని శ్రీ కామరాజ్ అన్నారు.

"ప్రధాని విషయం అలా వదలండి. కనీసం ఉపప్రధాని హోదాలో వున్నవారైనా తమకు లెజిస్లేచర్ పార్టీ లేదా పార్లమెంటరీ పార్టీ అనుకోండి. నాయకులు ప్రభుత్వంలో పదవులు ఇవ్వకూడదు. ఈ ప్రభుత్వం నిర్ణయంగా కష్టంతోనంగా పార్టీ కార్యక్రమాలను అమలుజరపగలిగితేనే కాంగ్రెసు ప్రభుత్వంలో చేరగలమని స్పష్టీకరించాలి. ఆ పద్ధతి కొంతవరకు ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దగలదు" అని శ్రీ కామరాజ్ అన్నారు.

ఒక విలేకరి: శ్రీ కామరాజ్ రాజకీయాలలో అధికారంలో లేకున్నా ఆయన మాటలకు ప్రాధాన్యం వుంటుంది.

శ్రీ కృష్ణమాచారి: అధికారంలో వుంటేనే అత్యంత ప్రాధాన్యం.

మరొక విలేకరి: మేము అధికారంలో వున్నవారిని అశ్రయించి తిరిగే రాజకీయ నాయకులము కాదు గదా.

శ్రీ కృష్ణమాచారి: మీరువారిమీదనే ఆధారపడుతున్నారుగా.

విలేకరి: కావచ్చుకాని నాయకుల మాదిరికాదు, తిడవుంది.

అంతకు ముందు శ్రీ కామరాజ్ పత్రికల వారి ప్రశ్నలకు సమాధానాలు యిచ్చారు.

కాంగ్రెసు పార్టీ మాటలకు, వారి ప్రభుత్వాల చేతలకు పొంతన లేకుండా వుంటున్న పద్ధతిని ఒక విలేకరి ప్రస్తావించగా, అగ్ర నాయకులలో విభాయితీ పెరగాలని శ్రీ కామరాజ్ అన్నారు.

"ప్రధాని విషయం అలా వదలండి. కనీసం ఉపప్రధాని హోదాలో వున్నవారైనా తమకు లెజిస్లేచర్ పార్టీ లేదా పార్లమెంటరీ పార్టీ అనుకోండి. నాయకులు ప్రభుత్వంలో పదవులు ఇవ్వకూడదు. ఈ ప్రభుత్వం నిర్ణయంగా కష్టంతోనంగా పార్టీ కార్యక్రమాలను అమలుజరపగలిగితేనే కాంగ్రెసు ప్రభుత్వంలో చేరగలమని స్పష్టీకరించాలి. ఆ పద్ధతి కొంతవరకు ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దగలదు" అని శ్రీ కామరాజ్ అన్నారు.

అకస్మాత్తుగా తిరువాలవలె కాంగ్రెసు పక్షాలు ఇరుగుతున్నవని, గం భీరత లోపించిందని ఒక విలేకరి పేర్కొనగా ఓటువేసే వెడదామని అనేక మంది తనలాగా వచ్చి వుంటారని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

కాంగ్రెసు మహాసభ ప్రారంభం

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10—

భారత జాతీయ కాంగ్రెసు 71 వ బహిరంగ సమావేశం నేడిక్కడ లాల్‌బహదూర్ నగర్‌లో ప్రారంభమైనది. పండేమాతరంతో ప్రారంభమైన ఈ మహాసభకు జనం ఎక్కువగా రాలేదు. లాల్‌బహదూర్ స్టేడియంలో సగం మాత్రమే నిండింది.

సభ ప్రారంభమయ్యేవరికి ఎండ బాగానే వుంది. ప్రేక్షకులు అల్పాసనాలు గల గ్యాలరీలలో కూర్చున్నారు. త్రివర్ణ పతాకాలతోను, పూలమాలలతోను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై నాయకులు ఆసీనులైనారు. మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి "అంధ్రకేసరి" ప్రకాశం ప్రభృతుల చిత్రపటాలు అలంకరించబడ్డాయి.

చంద్రమండలంలో సర్వేయర్ నౌక

సురక్షితంగా దిగిన తర్వాత భూమిమీదకు ఫొటోలు పంపుతున్నదట

వషింగ్టన్, జనవరి 10— అమెరికా ప్రయోగించిన సర్వేయర్-7 రోదసీ నౌక నిన్న రాత్రి చంద్రమండలం మీద సురక్షితంగా దిగింది. అది అక్కడ ఫొటోలుతీసి, భూమి మీదకు ప్రసారం చేయడం ప్రారంభించింది.

సర్వేయర్‌నౌక చంద్రోపరితలం మీద దిగిన తర్వాత 42 నిముషాలలోనే ఫొటోలు పంపడం ప్రారంభమైందని ఇక్కడ జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీ అధికారులు వెల్లడించారు.

మొట్ట మొదటగా అందిన కొన్ని ఫొటోలు సర్వేయర్ పాదాల గుర్తులను చూపిస్తున్నాయి. అనుకున్నప్రకారం సర్వేయర్‌నౌక చంద్రమండలంలోని పైకో బిలానికి ఉత్తరంగా 25 మైళ్ళలోగల ప్రాంతంలో దిగినదీ, లేనిదీ ఫొటోలు తెలపడంలేదు.

భూమిమీద నుంచి పూర్తిదర్శినీ యంత్రాల ద్వారా, చంద్రమండల ఉపగ్రహాలు పేకరించిన ఫొటోల ద్వారా సమకూరిన సమాచారాన్ని బట్టి సర్వేయర్-7 రోదసీ నౌక దిగిన ప్రాంతం కిలామయమై వుండవచ్చునని అంచనా వేయబడుతున్నది. ఆ ప్రదేశంలో పెద్ద పెద్ద బండ రాళ్ళు గల కొండలు, లోయలు వుండి వుండవచ్చునని భావిస్తున్నారు.

ఆ ప్రాంతంలో చంద్రోపరితలం మీద అయిదు మొదలుకొని పది మీటర్ల ప్రమాణం గల వస్తు సముదాయాలు కలవని కూడా పత్యేసిస్తున్నారు.

పైకో బిలం ఉల్కా పాతం వల్ల కలిగివుంటుందని శాస్త్రజ్ఞుల అంచనా. కొన్ని కిలోమీటర్ల లోతు జరిగిన పరిణామం పలితంగా చంద్రోపరితలంమీద విడిచిపెట్టబడిన వస్తు సముదాయాన్ని పరిశీలించడం సర్వేయర్ నౌక ప్రయోగం ముఖ్యలక్ష్యం.

చంద్రగోళ పరిశోధనలో అమెరికా ప్రయోగించిన మానవ రహితంకాని రోదసీనౌకలలో ఇదే చివరిదికాగలదు.

సర్వేయర్-7 పెద్ద పెద్ద గండశిలలతో కూడిన పర్వత ప్రాంతంలో దిగినట్టు భావిస్తున్నారు. దాని మూడు

తాష్కెంట్ ఒప్పందం అమలుకు కృతనిశ్చయం

సోవియెట్ ప్రధానికి పంపిన సందేశంలో ప్రధాని ఇందిరాగాంధి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 10 —

తాష్కెంట్ ఒప్పందాన్ని పూర్తిగా అమలుజరపడానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయంతోవున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పునరుద్ఘాటించారు.

ఇండో-పాకిస్తాన్ సహకారానికి, సామరస్య సాధనకు భారత ప్రభుత్వం పెక్కు కార్యక్రమాలను గైకొన్నప్పటికీ, ఇంకా ఈ లక్ష్యాన్ని సాధించడానికి చాలా కృషి చేయవలసివున్నదని ఆమె అన్నారు.

తాష్కెంట్ ఒప్పందం వార్షికోత్సవం సందర్భంలో సోవియెట్ ప్రధాని కోసిగిన కు నేడు పంపిన లేఖలో ఆమె ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

"రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున తాష్కెంట్‌లో రెండు దేశాలమధ్య మామూలు సంబంధాలు నెలకొల్పుకోవాలనే నిర్ణయానికి వాగ్దానంచేస్తూ ఇండియా ప్రధాని, పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఒక ప్రకటనపై సంతకం చేశారు. ఆ ఒప్పందం లక్ష్యాలను నెరవేర్చడానికి మా కృషిని కొనసాగించగలమని వాగ్దానం చేస్తున్నాం.

"ఈ ఒప్పందం రూపొందడంలో మీ పాత్ర భారత ప్రజలకు మరువరానిది. తాష్కెంట్ ఒప్పందం ఇండో-పాకిస్తాన్ సహకారానికి, రెండు దేశాల మధ్య సామరస్యానికి తోడ్పడగలదని ఆశిస్తున్నాము. ఈ లక్ష్యసాధనకు ఇప్పటికే చాలా దర్యాప్తు గైకొన్నాము.

"తాష్కెంట్ ఒప్పందం సోవియెట్ యూనియన్, ఇండియాల మధ్య మైత్రి సంబంధాలు బలపడడానికి దోహదం చేసింది మన సంబంధాలు మరింత బలపడగలవని నేను విశ్వసిస్తున్నాను."

గిరిజనుల సముద్ధరణకు కృషి

శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10 —

దేశంలో గిరిజనులను అంటరాని వారుగా పరిగణిస్తున్నారని, హరిజనుల పట్ల కంటే అధ్వాన్నంగా గిరిజనుల పట్ల వ్యవహరించడం జరుగుతున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన కాంగ్రెస్ వర్గాల ప్రసంగిస్తూ, గిరిజనులపట్ల సమాజం, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపట్ల శ్రీ నిజలింగప్ప తమ విచారాన్ని వ్యక్తంచేశారు. గిరిజనులకు అవసరమైన సౌకర్యాలను కూడా సమకూర్చడం జరిగడంలేదని, ఇది మిక్కిలి దురదృష్టకరమైన విషయమని శ్రీ నిజలింగప్ప అన్నారు.

మైసూరు రాష్ట్రానికి సంబంధించి కంతవరకు గ్రామాల పునర్విభజన జరిగినప్పుడు గిరిజనుల ప్రత్యేక అవసరాలు గుర్తించబడ్డాయని, గిరిజనుల అభివృద్ధికి ఇంకా చాలా కృషి జరగవలసివుందని ఆయన అన్నారు.

తమ రాష్ట్రంలోని కొందరు అధికారులు వెనుకబడిన తరగతుల వంశీయుల పట్ల ప్రత్యేకమైన కక్ష అవక్తి లేకపోవడం వల్ల శ్రీ నాయక్ విషాదం వ్యక్తంచేశారు. అటువంటి అధికారులవలన వెనుకబడిన తరగతులవారిలో అసంతృప్తి ప్రజలకున్నదనీ, అందువల్ల గిరిజనుల కష్టనష్టాలను, పాదకబాధలను బాగా తెలిసిన అధికారులే అభివృద్ధి పథకాలను అమలుపరచాలని ఆయన సూచించారు.

ఒక గిరిజన గ్రామంలో జరిగించిన కేంద్ర పారిశ్రామిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా ప్రసంగిస్తూ వెనుకబడిన తరగతులవారి సంక్షేమం, గిరిజనుల సంక్షేమానికి పెక్కు పథకాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు వివరించారు. గిరిజన నాయకులు, వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులు సమాజక్షేమ ఆయా పథకాలను విజయవంతంగా అమలుచేయడానికి తగు చర్యలను సూచించాలని శ్రీ అశోక్‌మెహతా అన్నారు.

కేంద్ర పారిశ్రామిక, సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి పి. రేణుగుహ మాట్లాడుతూ, దేశంలో గిరిజనుల సముద్ధరణకు ప్రత్యేక ఎట్టి కృషి చేయలేదనడం వాస్తవం కాదని అన్నారు. అయితే గిరిజనుల పరిస్థితులు అభివృద్ధిపరచడానికి ఇంకా పెక్కు చర్యలను గైకొనవలసిన విషయం వాస్తవమేనని ఆమె అంగీకరించారు.

తమకు కేటాయించబడిన నిధులను సద్వినియోగం చేసుకోనవలసిందిగా శ్రీమతి గుహ గిరిజనులకు ఉద్బోధించారు.

కేంద్ర పారిశ్రామిక సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కె. వి. ముత్యాలరావు ప్రసంగిస్తూ, గిరిజన విద్యార్థులకు ఇష్టగ్రామాలను హెచ్చించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వాగ్దానం చేసినట్టు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర పారిశ్రామిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అరిగె రామస్వామి కూడా ప్రసంగించారు.

అంతకుముందు కన్వీనర్ శ్రీ డి. హనుమంతరావు అతిథులను స్వాగతించారు.

దొరవేషంలో దొంగ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9 —

స్వతహాగా ఇద్దరు దుస్తులు, రెడ్‌గేట్ బ్యాడ్జి ధరించిన ఒక దొంగను పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శ్రీ రాజా అనే వ్యక్తిని జేబుకొట్టేస్తుండగా పోలీసులు పట్టుకొన్నారు.

ఈ జేబు దొంగ తన పేరు టి. వి. ఎస్. మణి అని, తంజావూరు జిల్లా అని చెప్పాడు. ఇతను ఒక రెడ్‌గేట్ బ్యాడ్జి కొటిపేసి, రెడ్‌గేట్ పలే పోజు పెట్టి దర్జాగా పెండాలాలను, ప్రముఖుల కోసం రిజర్వుచేసిన టిక్కెట్లలోను తిరుగుతున్నాడు. ఇంతకు ఒక ఆంధ్ర విద్యార్థిని జేబులో సొమ్ము కత్తిచూపి అపహరించి పెళ్ళి డేరాని ఆగుదర గోతులలో చేతి దెబ్బలు తగిలి చూశాడు. కాని, వదలి బిడ్డాడు.

గుండెకు మరొక అద్భుత శస్త్రచికిత్స

న్యూఢిల్లీ, జనవరి 10 —

ఒక స్త్రీ గుండెకు సంబంధించిన "వాల్వ్"ను తొలగించి, దాని స్థానంలో ఒక అవుడూత గుండెకు చెందిన "వాల్వ్"ను అమర్చిన సంఘటన ఇక్కడ తెలియవస్తుంది.

న్యూఢిల్లీ ఎయిమ్స్ సమీపంలోని బెయిలీన్‌సన్ ఆసుపత్రిలో జరిగిన ఈ శస్త్రచికిత్సకు ప్రొఫెసర్ మారిస్ లెవీ నాయకత్వం వహించారు. ఈయన ఈ అనుభవంతో హృదయ కోశ శస్త్రచికిత్సా విభాగాధిపతి. ఒక అంతుపుకు చెందిన "వాల్వ్"ను ఈ విధంగా మనిషికి అమర్చడం ఇదే ప్రథమం. ప్లాస్టిక్ వాల్వ్‌లు అమర్చడం మాత్రం చాలాసార్లు జరిగింది.

ప్రొఫెసర్ లెవీ మూత్రపిండాల మార్పిడిలో కూడా పటిష్టుడు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలలో ఓటు చేస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

మహాసభలకి ప్రవేశం లభించని ఎస్. ఎస్. మిశ్రా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10 —

లాల్‌బహదూర్ స్టేడియంలో తన ప్రవేశానికి పోలీసులు అడ్డంకం కలిగించినట్టు ఎ. ఐ. సి. సి ప్రారంభం రోజున శ్రీ ఎస్. జైన్ ఫిర్యాదుచేయగా, నేను అదేరకమైన ఫిర్యాదు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా చెయవలసివచ్చింది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఎన్నికల పరిణామాలను బహిరంగ సమావేశంలో ప్రకటిస్తుండగా శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ప్రవేశానికి పోలీసులు అంతరాయం కలిగించడం కేవలం కాకతాళీయంగా జరిగింది.

అయితే శ్రీ జైన్ ఏదో ఒకవిధంగా స్టేడియంలో ప్రవేశించగలిగాడు. అంతేకుండా ఆయనకు ఇష్టంలేని కలిగినందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ మహావణ కూడా చప్పట్లు కొట్టగా, శ్రీ మిశ్రా ఎవరికీ ఫిర్యాదు చెయలేదు. ఏ మంత్రి ఆయన విషయం ఎట్టించుకోనలేదు.

పోలీసులు తమ యూనిఫారంలో వున్నారీ, పేవాడకం యూనిఫారంలో వున్నారీ గుర్తించని శ్రీ మిశ్రా, తనకు లాల్‌బహదూర్ స్టేడియంలోకి వెళ్ళడానికి అనుమతి పొందే నిమిత్తం పేవాదళం యూనిఫారంలో వున్న పోలీసులను సంప్రదించడానికి చేసిన ప్రయత్నం విఫలమైనది.

పేవాదళం వలంటీర్లు ఆయనను ఒక గేటునుంచి మరొక గేటుకు పంపగా, చివరికి ఆయన ప్రతికలవారికి మహిళలకు ఉద్దేశించిన గేటువద్దకు వచ్చారు. అక్కడి వాలంటీర్లు ఈ గేటుగుండా ప్రవేశానికి అనుమతి నివ్వలేమని చెప్పారు.

తనను వలంటీర్లు వెనుకకు నెట్టివేస్తుండగా "ఈ తమాషాఏమిటి? ఏమి ఏర్పాట్లు" అని శ్రీ మిశ్రా కేకలు వేశారు.

ఏర్పాట్లు సవ్యంగా లేనందువల్ల ఎ. ఐ. సి. సి. సభ్యులు, ప్రతినిధులు మాత్రమే గాకుండా ప్రతిఒక్కరు స్టేడియంలోకి వెళ్ళడంలో చిక్కులను ఎదుర్కొన్నారు.

ఎవరు ఏ గేటుగుండా ప్రవేశించాలన్న విషయాన్ని ముందుగా ఎవరికీ తెలియజేయలేదు.

జగజీవన్‌రామ్ ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

ఈ తీర్మానం మార్గం చూపడంలేదని, తగినంత వ్యవధిని పైబాటిని పరస్పర వైరుధ్యాలపట్ల ఈ ప్రకటన లాటి కపే ఏపిభాగిలవని శ్రీ జగజీవన్‌రామ్ వివరించారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో పట్టభద్రులు పెరిగిపోవడంపట్ల, ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు. బాటిని ఆయా ప్రాంతాలలోని అధికార పక్షాలే రెచ్చగొడుతున్నవని ఆయన చెప్పారు. వ్యక్తిగతహితమైన ప్రతిపక్షాలు కూడా వహరించని ధోరణిలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు మంత్రులు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

కొన్ని వాటాలు కార్మిక, వ్యవసాయ కార్మిక రంగాలలో అశాంతిని, వర్గపోరాటాలను రెచ్చగొడుతున్నాయని ఆయన విరవించారు.

ఇండియా సెక్యులరిస్టు స్వభావం అవ్యాప్తమైనదని, పిన్న వర్గాలకు చెందిన ప్రజలు శతాబ్దాల తరబడి ఇక్కడ శాంతియుతంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు.

అయితే, సెక్యులరిజం పట్ల విశ్వాసం లేని పార్టీలు దేశంలో వున్నవని, అవి మత రాజ్యం మనదేశంలో ఏర్పడాలని కోరుతున్నవని, ఈ పక్షాలు తాము అన్ని మత వర్గాలను చేరుకుంటామని ప్రకటిస్తున్నాయని, కాని అదుపులలో అది కుదిరేదని ఆయన అన్నారు. ఈ పార్టీల అదిర్పం 20వ శతాబ్దానికి చెందినది కాదని, అది పద్నాల్గవ శతాబ్దానికో, ఏదిహేనవ శతాబ్దానికో చెందిన మన సత్యమని శ్రీ జగజీవన్‌రామ్ గర్జించారు.

సెక్యులరిజంలోను, ప్రజాస్వామ్యంలోను విశ్వాసం వున్న పార్టీ ఒక్క కాంగ్రెసేనని కడిపిన ఏకాది ఋజువుచేసిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో సవాళ్ళను ఎదుర్కొనడానికి వీలుగా పార్టీని పునర్జీవింప జేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఇతర పార్టీలు అధికారంలోకి రావడానికి కాంగ్రెసు ప్రతిపక్షంగదని ఆయన స్పష్టంచేశారు.

దేశ వస్తుస్థితిని, సమగ్రతను పరిరక్షించడమే కాంగ్రెసు పార్టీ కర్తవ్యమని. దేశపురోగతికి అవసరమైన శాంతి, సామరస్యాలను కాపాడడం అవసరమని మాత్రమే కాంగ్రెసును పార్టీ భావిస్తున్నట్టు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

కొన్ని రాష్ట్రాలలో విభిన్న సిద్ధాంతాలు విధానాలగల విపక్ష రాజకీయ పక్షాలతో మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడినవని శ్రీ రెడ్డి అన్నారు. ఈ మిశ్రమ మంత్రివర్గాలలో మంత్రులు బాహాటంగా వరవరం విమర్శించుకోవడం సహజమైనదని ఆయన అన్నారు.

మిశ్రమ మంత్రివర్గంలోని రాజకీయ పక్షాలు ప్రధానంగా తమ, తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి యత్నిస్తున్నవని దాని పరిణామంగా శాంతి, భద్రతలకు భంగం వాటిల్లే ప్రభుత్వంలో గందరగోళ పరిస్థితి ఏర్పడుతున్నదని ఆయన అన్నారు.

శాంతి, భద్రతల పరిస్థితి అరాజకత్వానికి దారితీయడాన్ని ప్రజలు సహించరని ఆయన అన్నారు. ప్రభుత్వాలు దేశ సమైక్యానికి విఘ్నంగా వ్యవహరించడాన్ని వారు సహించరని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

శాంతి, భద్రతలను కాపాడలేని ప్రభుత్వాలకు అధికారంలో వుండే హక్కు లేదని శ్రీ రెడ్డి ఉద్ఘాటించారు.

ఈ సమస్యలకు రాష్ట్రాలు పరిరక్షించలేనప్పుడు శాంతి, భద్రతలను కాపాడవలసిన బాధ్యత కేంద్రంపైన కలదని ఆయన అన్నారు.

గత జనరల్ ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ ఓటమిపోయిన, ప్రజలలో దానిపట్ల విశ్వాసం తగ్గలేదని ఆయన అన్నారు. కేంద్రంలోను, ఎనిమిది రాష్ట్రాలలోను అది తిరిగి అధికారంలోకి వచ్చిన దని ఆయన అన్నారు.

మూడు రాష్ట్రాలుతప్ప మిగిలిన రాష్ట్రాలన్నింటిలో అది పెద్దపార్టీగా ఎన్నికైనదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెసు ఓటమికి కారణాలు

దుర్భిక్ష పరిస్థితులవల్ల ఏర్పడిన ఆహారం కొరత పరిణామ ప్రజలలో ఏర్పడిన అశాంతి అసంతృప్తి కాంగ్రెసు ఓటమికి కారణమని ఆయన అన్నారు. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ దెబ్బతినడానికి పార్టీలో అంతర్విభేదాలు కూడా తోడ్పడినవి వారు ఒక లేఖ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత చర్య వల్ల దేశాన్ని హిందీ, హిందీయేతర ప్రాంతాలుగా రెండు విధాలుగా విభజించడం జరగగలదని. పేర్పాటు ధోరణులు బలపడే అవకాశం కల్పించడమే కాగలదని వారు పేర్కొన్నారు.



విషయ నిర్ణయ సభలో తన తీర్మానంపై ప్రసంగిస్తున్న శ్రీ జి. సి. కొండయ్య

"భాషా విధానాన్ని సవరించాలి"

ప్రధానికి 60 మంది ఆంధ్ర శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 10 — హిందీ, హిందీయేతర ప్రాంతాల ప్రజలకు సమాన అవకాశాలు, సమాన ప్రతిపత్తి కల్పించడానికి వీలుగా భాషా విధానాన్ని సవరించాలని 60 మంది ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ రాజగోపాలరెడ్డి ఈ శాసనసభ్యుల బృందానికి నాయకత్వం వహించారు.

అధికార భాషా (సవరణ) బిల్లు, శాసనం లక్ష్యాలకు విరుద్ధమైనవి, అవి హిందీయేతర ప్రాంతాల ప్రజలను రెచ్చగొడానికే తోడ్పడుతున్నవని వారు ఒక లేఖ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత చర్య వల్ల దేశాన్ని హిందీ, హిందీయేతర ప్రాంతాలుగా రెండు విధాలుగా విభజించడం జరగగలదని. పేర్పాటు ధోరణులు బలపడే అవకాశం కల్పించడమే కాగలదని వారు పేర్కొన్నారు.

సిడ్నీ క్రికెట్ మ్యాచ్ డ్రా

సిడ్నీ, జనవరి 10 — ఇండియా, న్యూ సౌత్ వేల్స్ జట్టుల మధ్య నేడిక్కడ జరిగిన క్రికెట్ మ్యాచ్ డ్రా గా ముగిసింది.

నేడు లంచ్ విరామసమయానికి న్యూసౌత్ వేల్స్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 106 పరుగులను చేసింది. ముందుగా వికెట్ నష్టానికి 146 పరుగులను చేసి న్యూసౌత్ వేల్స్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన ఇండియా జట్టు టీ విరామ సమయానికి నాలుగు వికెట్లకు 52 పరుగులను మాత్రమే చేసింది. ఆరు వికెట్ల నష్టానికి పందొమ్మిదు గులను చేసినప్పుడు ఇరుజట్టుల మధ్య అట డ్రా అయింది.

స్కోరు : న్యూ సౌత్ వేల్స్ 288-140. ఇండియా 223-100

పశ్చిమ బెంగాల్‌లో మిశ్రమ ప్రభుత్వం

వారం రోజుల లోపల కాంగ్రెసు చేరే అవకాశం

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10 —

పశ్చిమ బెంగాల్‌లో వచ్చే వారంలో పలు కాంగ్రెసు ప్రో-గ్రెసివ్ డెమొక్రాటిక్ వంటి మిశ్రమ ప్రభుత్వం ఏర్పడే అవకాశం వున్నదని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జగేంద్రనాథ్‌దాస్ గుప్త నేడిక్కడ అన్నారు.

శ్రీ దాస్‌గుప్త, పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్లచంద్ర ఘోష్ రేపు కలకత్తాకు బయలుదేరనున్నారు.

స్వరాజ్యానంతరం పశ్చిమ బెంగాల్‌లో ప్రప్రథమంగా ఏర్పడిన్న మిశ్రమ మంత్రివర్గం ప్రమాణస్వీకారానికి నేతాజి సుభాష్‌చంద్రబోస్ జన్మదినోత్సవమైన 23వ తేదీ సూచింపబడుతున్నది.

శ్రీ కొడవగంటి కుటుంబరావు నవలకు సాహిత్య అకాడెమీ బహుమతి

హైదరాబాద్, జనవరి 10 — అరుణోదయ తెలుగు సాహిత్యానికి 1967-68 లో అకాడెమీ బహుమతుల నిమిత్తం శ్రీ కొడవగంటి కుటుంబరావు రచించిన "తారా" నవలకు లభించినట్టు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ప్రకటించింది.

అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు నిన్న ఈ విషయాన్ని ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

నవ-హిందీ ప్రాంతాలపై అధికార భాషా బిల్లు కలిగించే అదనపుభారం

పరిశీలనకు కమిటీని నియమించగలరట

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 10 —

ఇటీవల పార్లమెంటులో ఆమోదించబడిన అధికార భాషా సవరణ బిలు (తీర్మానంతోసహా) ప్రభావం కేంద్రం ఉద్యోగులను చేర్చుకొనే విషయం, పరిపాలనా దక్షత మొదలైన విషయాల మీద ఏ విధంగా పడగలదన్న విషయాన్ని పరిశీలించడానికి సీనియర్ కాంగ్రెసు నాయకులతో కూడిన ఒక సంఘాన్ని త్వరలో నెలకొల్పగలరని తెలుసున్నది.

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ రాష్ట్రాలకు చెందిన ఎ. ఐ. సి. సి. ప్రతినిధులవర్గం తమను కలుసుకున్నప్పుడు మాటన కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ నిజలింగప్ప, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారలు ఈమేరకు హామీ ఇచ్చారు.

కేంద్రం ఉద్యోగాలలో చేరే హిందీయేతర రాష్ట్రాలవారు భాషా విషయకంగా అదనపు భారాన్ని ఏ విధంగా మోయవలసి వస్తుందో దక్షిణాది ప్రతినిధులు వారికి వివరించినట్టు తెలుస్తున్నది. హిందీయేతర ప్రాంతాలవారు మాతృభాషకాక, ఇంగ్లీషులో మంచి పరిజ్ఞానం, హిందీలో సామాన్య జ్ఞానం సంపాదించవలసి వుంటుందని, ఈ విధంగావారు మూడుభాషలు అభ్యసించవలసి వస్తున్నదని, కాని హిందీవారు తమ మాతృభాష కాక ఇంగ్లీషులో సామాన్య పరిజ్ఞానం కలిగివుంటే కేంద్ర ప్రభుత్వాలకు అర్హత సంపాదించగలరనే విషయాన్ని వారు ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుని దృష్టికి తీసుకొని వచ్చారు.

ఈ పద్ధతివల్ల హిందీయేతర ప్రాంతాలవారి మీద అదనపు భారం పడడమేకాక, హిందీ ప్రాంతాల నుంచి వచ్చే కేంద్ర ఉద్యోగులు, హిందీయేతర ప్రాంతాలనుంచి వచ్చే ఉద్యోగులుమధ్య ఎడబాటు సంబంధం పొడమవని వారు అన్నారు.

పరిపాలన ఉత్తర్వుల ద్వారా అదనపు భారాన్ని తొలగించితే పరిస్థితి అదివరకటి తర్జనభర్జనలో శ్రీమతి గాంధి అడిగారు. అది సాధ్యమవుతుందనే విషయంపట్ల ప్రతినిధులు వ్యక్తం వేదాం వెలిబుచ్చారు. హిందీవారికికాని లేక హిందీయేతరులకు కాని అనవసర భారాన్ని కలిగించకుండా పార్లమెంటు తీర్మానాన్ని మార్చాలని వారు అన్నారు.

ప్రధానితో సంప్రతించిన మీదట హిందీ, హిందీయేతర ప్రాంతాల ప్రతినిధులతో కూడిన ఒక సంఘాన్ని తాను నెలకొల్పగలనని కాంగ్రెసు అధ్యక్షుడు ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

తర్వాత సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరవల్పలం, తమిళనాడు కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. వి. అలగేశన్, శ్రీ యుతులు తులసీదాస్ (పైమారు), ఎం. సత్యనారాయణరాజు (ఆంధ్ర), టి. చెంగల్వరాయన (మద్రాస్), శ. టి. శోవలరామ్ (మద్రాసు), ఎన్. మహాలింగం, ఆర్. వి. స్వామినాథన్, శ్రీమతి టి. ఎస్. అనంతనాయకి, ఎంరామమూర్తి లు వున్నారు.

భాషా సమస్య పరిష్కారానికి కృషి

కేంద్ర ప్రభుత్వానికి యువజన కాంగ్రెసు విజ్ఞప్తి

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 10. అధికార భాషా సమస్యపై ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం అఖిలభారతం చెందిన ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని భారతీయ యువజన కాంగ్రెసు జాతీయ అధ్యక్షుడు శ్రీ యశ్‌పాల్ కపూర్ నేడు విజ్ఞప్తిచేసింది.

భాషా సమస్యపై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని పొందించే నిమిత్తం దేశంలో యువజనులను, విద్యార్థి సంఘాలను సమావేశపరచాలని కౌన్సిల్ నిర్ణయించింది.

యువజన కాంగ్రెసు కన్వీనర్ శ్రీ ఎం. ఎస్. డి. తివారీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. భాషా ఆందోళన సందర్భంగా యువజనులు, విద్యార్థులపేరిట జరుగుతున్న దౌర్జన్యకాండను ఈ సమావేశంలో తీవ్రంగా ఖండించారు.

ఎం. ఐ. సి. సి. రహస్య సమావేశం ఏర్పాటు

అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప హామీ

లాల్‌బహదూర్ నగర్, జనవరి 10 — నాల్గవ సాధారణ ఎన్నికల అనంతరం దేశంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితి దృష్ట్యా కాంగ్రెసుసంస్థపరిస్థితులను సమస్యలను గురించిఎఐసిసి.ఐ.సి.సి.రహస్య సమావేశం జరగగలదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు హామీ ఇచ్చారు.

ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశంలో ఆంధ్ర పత్యుడు శ్రీ జి. వి. కొండయ్య ప్రతిపాదించిన అధికార తీర్మానంపై రెండు గంటలపేపు చర్చ జరిగిన అనంతరం కాంగ్రెసు అధ్యక్షులు మాట్లాడుతూ ఈ మేరకు హామీ ఇచ్చారు.

కాంగ్రెసేతర పార్టీల బలం సంపాదించడానికి కాంగ్రెసు పార్టీలో వర్గతత్వాలు స్వస్తిచెప్పాలని ఆయన అన్నారు.

ప్రజల ఆర్థిక ప్రగతికి తోడ్పడే విధంగా కాంగ్రెసు నాయకులు త్వరలో ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన అన్నారు.

"భాషా విధానాన్ని సవరించాలి"

ప్రధానికి 60 మంది ఆంధ్ర శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 10 — హిందీ, హిందీయేతర ప్రాంతాల ప్రజలకు సమాన అవకాశాలు, సమాన ప్రతిపత్తి కల్పించడానికి వీలుగా భాషా విధానాన్ని సవరించాలని 60 మంది ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ రాజగోపాలరెడ్డి ఈ శాసనసభ్యుల బృందానికి నాయకత్వం వహించారు.

అధికార భాషా (సవరణ) బిల్లు, శాసనం లక్ష్యాలకు విరుద్ధమైనవి, అవి హిందీయేతర ప్రాంతాల ప్రజలను రెచ్చగొడానికే తోడ్పడుతున్నవని వారు ఒక లేఖ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత చర్య వల్ల దేశాన్ని హిందీ, హిందీయేతర ప్రాంతాలుగా రెండు విధాలుగా విభజించడం జరగగలదని. పేర్పాటు ధోరణులు బలపడే అవకాశం కల్పించడమే కాగలదని వారు పేర్కొన్నారు.

కొత్త పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ పునర్వ్యవస్థీకరణ జరగవలసివుందని, ఈ పనిని త్వరలో చేపడతామని శ్రీ నిజలింగప్ప అన్నారు.

రహస్య సమావేశం జరగవలసిన అవసరం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఎరిగివుందని తీర్మానంలో వ్యక్తమయిన భావాలతో ఏకీభవిస్తున్నామని శ్రీ నిజలింగప్ప అన్నారు.

రహస్య సమావేశం జరగగలదని హామీ యివ్వడం ధ్యేయ శ్రీ జి.సి. కొండయ్య తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

శ్రీ జి.సి. కొండయ్య ప్రసంగం

శ్రీ జి.సి. కొండయ్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కాంగ్రెసుసంస్థ స్వప్రయోజనాలు లేకుండా పనిచేస్తున్నదని సంస్థ కార్యకలాపాల నిర్వహణకు శిక్షణ పొందిన కార్యకర్తలు కూడా లేరని అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాంగ్రెసు ఒక్కటే పరిరక్షించ గలదని ఆయన అన్నారు. అయితే కాంగ్రెసు పక్షాలలో నిస్వార్థ కార్యకర్తలు లేకపోవడంతో కాంగ్రెసు వాదులతోపాటు ప్రజలలో కూడా విశ్వాసం సడలుతున్నదని దానివలన ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు అదనపు అవకాశం లభిస్తున్నదని అన్నారు.

భాషా సమస్యపైన, పశ్చిమ బెంగాల్ పరిణామాల విషయంలో కాంగ్రెసు అగ్ర నాయకత్వం పక్షమైన విధానాన్ని కార్యకర్తలకు సూచించలేదని ఆయన విమర్శించారు.

శ్రీమతి సావిత్రిబాయి (యు. పి.) అనధికారతీర్మానాన్ని సమర్థిస్తూ ఆత్మవిమర్శ అవసరమని అన్నారు. శ్రీ శంభుదీక్షిత్ యాదవ్ మాట్లాడుతూ కీలకమైన సమస్యలపై సమగ్ర చర్చ జరగడంలేదని అన్నారు.

రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన కొనసాగింపు

ప్రదర్శకులచే గుడివాడ, దోసపాడుల మధ్య టెలిఫోన్ తీగెల త్రెంపివేత

హైదరాబాద్, జనవరి 10 — కృష్ణాజిల్లాలోని దోసపాడు-గుడివాడల మధ్య టెలిఫోన్ తీగెలను మొన్న హిందీ వ్యతిరేక ప్రదర్శకులు తెంపివేశారని, టెలిగ్రాఫ్ సంబంధాలను ధ్వంసం చేశారని ఇక్కడకు అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

కర్నూలుజిల్లా ఆదోనిలో మొన్న విద్యార్థులు ఊరేగింపుగా హెడ్ పోస్టాఫీసుకువెళ్ళి హిందీ బోర్డులను పికివేశారు. పోస్టాఫీసు ఆవరణలో గోడలపై హిందీ వ్యతిరేక నినాదాలను ప్రదర్శకులు వ్రాశారు.

అనంతపురం జిల్లా హిందూపురంలోని విద్యార్థులు, గుంటూరులోని ఎ. సి. కాలేజి విద్యార్థులు మొన్న ఊరేగింపులు జరిపి క్లాసులకు గైర్హాజరయ్యారు.

రాష్ట్రంలో పెక్కుచోట్ల ప్రభుత్వోద్యోగులచే సల్లబ్యాడ్జిల ధరింపు

కేంద్రంతో సమంగా కరవు భత్యం చెల్లించనందుకు నిరసన

హైదరాబాద్, జనవరి 10 — కేంద్రంతో సమానంగా కరవుభత్యం మంజూరు చేయనందుకు నిరసనగా రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో నిన్న తక్కువ జీతం వచ్చే ప్రభుత్వోద్యోగులు సల్లబ్యాడ్జీలు ధరించారు.

ప్రభుత్వోద్యోగులు సంయుక్త కార్యాచరణ సంఘం గైకొన్న నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా

'నాన్-హిందీ ప్రజల భయాందోళనల తొలగింపు బాధ్యత హిందీవారిదే'

(1 వ పేజీ తరువాయి)

బలపరచి, గెలిపించారు. ఇతర పార్టీలు కూడా ఉండినప్పటికీ, అవి చాలవరకు కాంగ్రెసునుంచి చీలిపోయిన శాఖలు. ప్రాథమికంగా కాంగ్రెసు సిద్ధాంతానికి అవి భిన్నమైనవి కావు.

రాజకీయ అస్థిరత

కాని వర్గపరమైన, ప్రాంతీయ సమస్యలమీదట ఏర్పడిన ఎన్నో స్వరూప స్వభావాలు గత పది మాసాలలో అస్థిరంగానే ఉంటున్నవి. కేవలం ఎలిమిని రాష్ట్రాలలో మాత్రం కాంగ్రెసు అత్యధిక స్థానాలు గెల్చుకొని, ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. మిగిలిన రాష్ట్రాలలో ప్రతి ఎన్నికలనుంచి చీలికవచ్చిన పక్షాలతో కాంగ్రెసు తన సంఖ్యాబలాన్ని వృద్ధిచేసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. డి. ఎం. కె. పార్టీ అసమర్థతతో సంపూర్ణమైన మెజారిటి సంపాదించిన ఒక్క మద్రాసు రాష్ట్రంలో మినహా, మిగతా రాష్ట్రాలలో వివిధ పార్టీలు కలిసినందువల్ల మెజారిటి లభించడంతో యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వాలు ఏర్పాటు చేయబడినవి. ఆ తర్వాత కొంతకాలానికి హరియానా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో కాంగ్రెసు అసంతృప్తులు పార్టీనుంచి వెడలిపోవడంవల్ల ఆ కాంగ్రెసు ప్రభుత్వాలు పతనమైనవని, నూరియానాలో పార్టీల మధ్య అంతర్గతంగా ఏర్పడినందున అక్కడి క్రమబద్ధమైన మన్నీ ప్రభుత్వానికి అవకాశం లేక పోయింది. అందువల్ల మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, శాసనసభను కూడా రద్దుచేస్తూ రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది. సంతాల్‌లో యునైటెడ్ ఫ్రంటు నుంచి పద్నాలుగు మంది శాసనసభ్యులు వెలిపోవడంతో ఫ్రంటు మంత్రివర్గం రాజినామా ఇచ్చింది. కాంగ్రెసు మద్దతుతో నేడు అక్కడి మరొక మంత్రివర్గం అధికారంలో ఉన్నది. పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంటు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. రాష్ట్రాలలో ఇటువంటి అస్థిరత ఏర్పడినందున అక్కడి క్రమబద్ధమైన మన్నీ ప్రభుత్వానికి అవకాశం లేక పోయింది. అందువల్ల మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, శాసనసభను కూడా రద్దుచేస్తూ రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది. సంతాల్‌లో యునైటెడ్ ఫ్రంటు నుంచి పద్నాలుగు మంది వెలిపోవడంతో ఫ్రంటు మంత్రివర్గం రాజినామా ఇచ్చింది. కాంగ్రెసు మద్దతుతో నేడు అక్కడి మరొక మంత్రివర్గం అధికారంలో ఉన్నది. పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంటు మంత్రివర్గం ఏర్పడినప్పటికీ, అది అత్యంత దారుణమైన పరిస్థితిలో ఉన్నది. ఇటువంటి పరిస్థితి ఏర్పడడానికి ఆ రాష్ట్రంలో ఏర్పడిన ఆ ప్రత్యేక పరిస్థితులు కారణమైనవి. ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగి, ఫ్రంటు మంత్రివర్గం ఏర్పడి, ఆ మంత్రివర్గం ఏ పనులు చేయకుండా ఉండగానే ఆ రాష్ట్రంలో ఆకస్మికంగా

అఖిలభారత మహిళా సభ: హైదరాబాద్ లో మరికొన్ని సభలు

హైదరాబాదులో మహిళా మహాసభ వేదికపై ప్రధాని ఇందిరాగాంధి ప్రభృతులు. సభలో పాల్గొన్న కొందరు ప్రతినిధులు, కుడివైపు చిత్రం: మహిళాసభను ప్రారంభిస్తున్న శ్రీమతి ఇందిర



ఏ. ఐ. సి. సి. వేదికపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో ముచ్చటిస్తున్న ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్

ప్రధాని ఇందిరా గాంధితో శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి. మరికొందరు ఆంధ్ర మహిళలు

శ్రీ నిజలింగప్పతో శ్రీ కొత్తరఘురామయ్య

పదిహేను సంవత్సరాలలో గ్రామాల పునర్నిర్మాణానికి సమగ్ర పథకం — శ్రీ నిజలింగప్ప సూచన

(4 వ పేజీ తరువాయి)

వ్యవస్థమంచి మనకు సంక్రమించిన మన పరిపాలనా యంత్రాంగం. ప్రజాస్వామిక సోషలిజానికి కట్టుబడి ప్రధానంగా పిలిచేను రాజ్యాంగం ఉండున్న ప్రస్తుతంలో ఎటి ష్టంగా పనిచేయగలదా అని తెలుసుకోవలసి ఉన్నది. గత 20 ఎండ్ల అనుభవం దృష్ట్యా పద్ధతులలో, వ్యవసలో ఈ మార్పులు అవసరం పరిపాలనా యంత్రాంగం జటిల మైనదిగా, పై భాగం బరువుతో కూడినదిగా లేదా? నివారించవలసి ఉగు. ఆర్థికాలు లేనా వీటిని నివారించి. ఇప్పటికైనా పేరైన యంత్రాంగాన్ని ఎలా ఎర్పాటు చెయడం అనే విషయాలను కూడా ఆలోచించవలసి వున్నది. అర్థికాభివృద్ధి కార్యక్రమంలో మన ప్రజలు మరింత ఉపయోగకరంగా, క్రియా పూర్వకంగా పాల్గొనేటట్లు చేసేందుకు మార్గాలు ఏమిటో తెలుసుకోవలసి వున్నది. ఈ విషయాలను మనం శ్రద్ధగా ఆలోచించడం అవసరం, అవసరమైతే తోడన ఎదల, జాంధనీయమైన మార్పులను ధైర్యంగా, తటస్థాయిలేకుండా ప్రవేశపెట్టాలి. ఈ విషయంలో పరిపాలనా సంస్కరణల సంఘం మనకు పలో ఇవ్వగలదని ఆశిస్తున్నాను. కాక, ఒక సంస్థగా మనం కూడా ఈ ప్రశ్నలను గురించి ఆలోచించవలసి వున్నది. అప్పుడుండా ఆ పని జరుగుతున్నట్లు శ్రద్ధ తీసుకుంటాము.

మనం సమీక్షి చేయవలసిన మరింత ముఖ్యమైన ప్రశ్న ఒకటి ఉన్నది. ప్రజాస్వామ్యం, వ్యక్తి గౌరవం, సామాజిక న్యాయం ఆధారంగా ప్రజాస్వామిక సోషలిజం పునఃస్థాపన కాంగ్రెసు మహాసభలో మనం అమోదించి తీర్మానాన్ని ఎలాంటి అమలు జరుగుతుంది అన్నది ఆ ప్రశ్న. మన పథకంలో అలాంటి సమాజమైన మార్పు తీసుకువచ్చేందుకు చాలాకాలం పట్టుతుంది. కాక, కనీసం అమర్చుతల అవసరమైన చర్యలు తీసుకుంటున్నామా? వ్యక్తిని మార్చాలి మనం కదలితున్నామా? ధరలు, పేదలమధ్య అంతరాన్ని తగ్గించడంలో కృత కృత్యులమైనామా? అర్థికశక్తి కేంద్రీకరణను నివారించామా? ఆర్థిక వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకు రావడానికి పరిస్థితులను అనుకూలపరచడానికి ఏటిలో ఏ విధమైనకూడా ఎక్కువ కృషి చేయ లేదని మనం అంగీకరించవలసి వున్నది. ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను మన లక్ష్యాలను గురించి ఎప్పటికప్పుడు మనం సమీక్షించుకోవలసి వుంటుంది. ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన ప్రజాస్వామిక సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యంవైపు పురోగమించడంలో ప్రస్తుతం గొప్పగా గోచరించవలసిన ప్రమాణాలు కూడా లోపించినవి. అనేక కాంగ్రెసువాదుల విషయంలో నేకాక, సోషలిజానికి కట్టుబడి వున్నట్లు చెబుతున్న ఇతర రాజకీయ పార్టీల నిర్ణయాల విషయంలో కూడా ఈ సంగతి యథార్థం. ప్రజితిత్వ వ్యాపారం. బ్యాంకుల జాతీయకరణ లేదా వాటిపై సామాజిక అధి పత్యం, ప్రజితిత్వ ప్రైవేటు పరిశ్రమలు మొదలగు విషయాలపై మన నిర్ణయాలకాక. ఉన్నతస్థాయిలో వీరు కూడా ఉద్దేశ్య అభి ప్రాయాలు వెలబుచ్చుతున్నారు. మనకు ఏ సరిస్తున్న ఆర్థిక వనరు కావడంవల్ల, అభి ప్రాయభేదాలకు అవకాశం ఇస్తుందనుకోను పని అశ్చర్యపడిపోలేదు. కాని పొరుగు ఆర్థిక స్థాయి మెరుగుపడి, తత్ఫలితంగా ప్రజల పరిపూర్ణమైన, సుఖప్రదమైన జీవితం గడి పేందుకు, రాజకీయ మధ్య లేదా కొలిగిపోవ డానికి, వనరుల కేంద్రీకరణ నివారణకు, ఉత్పత్తి సాధనాలను విలైన వంతవరకు పరిం ప్రదీకృతం చేసేందుకు, అధికార వికేంద్రీ కరణకు వీలు కల్పించవలసి నే ల క్ష్యాన్ని దృష్టిలో వుంచుకోవాలి. అఖిల భారత కాం గ్రెసు సంఘం అమోదించిన దశ మాత్ర ప్రణాళిక, మనకు ఆదరణ వలందమైన కార్యక్రమాన్ని ప్రసాదిస్తున్నది. ఈ రాజ కీయ, సాంఘిక, ఆర్థిక అభియానాలు అమలుజరిపేందుకు ప్రజలవద్దనుంచి ఎల్లవ అవగాహనతో కూడిన సహకారం అత్యా వశ్యకం. ఇందుకోసం కాంగ్రెసు సంస్థ దీక్షబూని, ఆ కార్యాచరణకు తన్నుతాను తగిన అంకితం చేసుకోవలసి వున్నది. నాదించి పురోభివృద్ధిని గమనిస్తూ, అవర ణాలు ఆదిశించు చేసేందుకు కేంద్రం, రాష్ట్రా లలో వి కాంగ్రెసు ప్రభుత్వాలతో కాంగ్రెసు సంస్థ పరిచయమైన సంబంధాలు కూడా పెట్టుకోవాలి. దేశం దక్కగా అలా చేసిన, ఇతరులతో సహకారపడిన మిదట, ఇం దు కోసం సర్దుబాటు చేయవలసిన యంత్రాంగం తిరుతెన్నులు ఎలా వుండవలసినదీ నిర్ణయించగ సూచిస్తాను.

నిర్మాణాత్మక కృషి

స్వాతంత్ర్యసిద్ధి విమోచన కాంగ్రెస్ ఇప్ప టికీ దేశ వ్యాపితంగా పట్టు వాటుకున్న ఏకైక రాజకీయ పార్టీగా ఉటున్నది. కాని జనసహకారాన్ని దాని పట్టు. ఎల్లో దాని ఎదుకుపడి ప్రమాదకరంగా క్షీణిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర శాసనసభల ఎన్నికల సమయంలో ఇదే పరిస్థితి. సంస్థ ఎన్నికల సమయంలో, సత్యంను చేర్చించే సమయంలో, కాంగ్రెస్ కమిటీల ఎన్నికల సమయంలో మినహా ఇతర సమయాలలో మనం నిర్మాణ కార్యక్రమాలలో ఎలాంటి శ్రద్ధ చూపడంలేదు. ఈ నిష్క్రియతకు అనేక కారణాలు ఉన్నవి. యువజనులను కాంగ్రెసులోకి మనం ఆకర్షించకపోవడం ప్రధాన కారణమని నా అభిప్రాయం. మనలో వృద్ధులైనవారు యువజనులను ఆహ్వానించేందుకు ఇష్టపడడంలేదని నేను కొన్నిసందర్భాలలో తెలుసుకుంటు న్నాను. మనం యువజనులను ఆహ్వానించి. వారికి శిక్షణ ఇవ్వడం అవసరం, అంతే కాదు— ప్రజాసంఘాలు సర్వీలును, దేశ భక్తులైనవారు సత్యాగ్రహంను సిద్ధాంతాన్ని అర్థంచేసుకుని—ఉద్దేశాలలోగే సాధనలు కూడా మంచివిగా ఉండవలసిన అంశాన్ని అంగీక రించునట్లు శిక్షణ ఇచ్చిన అవకాశ పుడుపుని నాయకత్వం క్రింద. అదర్శప్రాయంగా నిర్వహించబడిన భారతదేశ స్వాతంత్ర్య సమరాన్ని గురించి కూడా వారికి తెలియ పరచాలి. భేదాభేదాల మనం పురోగమించ కూడదు. మనలక్ష్యాలను పునరుద్ఘాటిస్తూ, అవ రణలో పాల్గొనదగ పురోగతిని సమీక్షి చేసేందుకు, యువజనులను ఆకర్షించేం దుకు, యువ నాయకత్వం అభివృద్ధానికి అవకాశ మివ్వేందుకు, లోగడ నిర్దిష్ట వ్యవధి ప్రకారం జరగ, రాష్ట్ర రాజకీయ మహాసభలను ప్రోత్సహించిన మన పాత పద్ధతిని పునరుద్ధరించాలని నేను అభిప్రా యపడుతున్నాను. మనంతట మనం గాంధీజీ చూపిన సత్యహింసల మార్గాన్ని విడిచి పెట్టి. మాటలు చేతల మధ్య పొందిక నెలకొల్పడంద్వారా, మన యువజనులు గాంధీజీని గురించి తెలుసు కొనడానికి మనం సహాయపడవలసి ఉన్నది. గాంధీజీ బోధనలను మనం పక్కనిడకూడదు. పక్కనిడిన ఎడల, శాంతిస్థిరత్వాలకు భంగం లేకుండా సాంఘిక మార్పుతీసుకొని రావ డంలో మన ప్రయోగానికి ముప్పుకలిగిస్తాము.

కాంగ్రెసుచరిత్రలోని ప్రస్తుత క్లిష్టదశలో, పరీక్ష సమయంలో ప్రతి కాంగ్రెసువాది తగి నంత ఆత్మపరిశోధనకు పూనుకొని, గాంధీజీ బోధించిన విశిష్ట సూత్రాల ప్రకారం కాను వ్యవహరిస్తున్నాడో లేదో తనకుతాను ప్రశ్నిం చుకోవాలని కూడా కోరుతున్నాను. ఎట్టుకు ఉన్నప్పటికీ అలను తన ప్రవర్తనలో, నడ వడిలో అవసరమైన ప్రమాణాలను పాటిం చినట్లయితే సమస్యలేదు అంటే పైకారి రాగ ద్వేషరహితమై విస్పష్టమైనదిగా ఉన్నదా? కాంగ్రెసువాదులు వారికి వారు ఈ ప్రశ్నలు దరిపి వేయడం తప్పనిసరిగా. సత్వరంగా చేయవలసిన పని. మనం రకకాలుగా మాట్లా డడం విరమించాలి. సంస్కృతిరహితమైన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయాలను మనం సమైక్యంగా, సామరస్యంతో అమలు జరపాలి. ఇందుకు కేంద్రంలో, రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ సంస్థను సరిపిది. మెరుగు పరిచడం అవసరం. కాంగ్రెస్ అసామాజికగా మారిపోవడం ఇక ఎంతమాత్రం వీలుకాదు. కాంగ్రెస్ కార్యాలయం చక్కదకా. సామ ర్థ్యంతో పనిచేయాలి. అత్యుత్ప ఏకాభిప్రాయ సమన్వయం ఒకటి వుండాలి. ప్రజలతో సంబం ధాలను ఇప్పటికన్న మెరుగైనవిధంగా అవ సరం. క్రమబద్ధతలో పనిచేసే కార్యకర్తలు కావాలి. దేశంలో కాంగ్రెసు ప్రభుత్వాల మధ్య ఇతోధికమైన అవగాహన, అను సంధాన, సమన్వయం, సహకారం కూడా అవసరం, జటిలమైన ఈ సమస్యను గురించి అవసరమైన పరిశీలన జరిపేందుకు నాకు వ్యక్తి పొరికిన వెంటనే, మీ సలహాలు, సూచనలు ఆధారంగా కాంగ్రెసు సంస్థ కృషిని, కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిం చేందుకు అవసరమైన చర్య తీసుకోవాలని అనుకుంటున్నాను.

సమగ్రమైన జీవనంకోసం...

కాని, ప్రజాస్వామిక వ్యవస్థలో సామాన్య పౌరుడి విధులను గురించి అందరికి బోధపరిచడం కూడా మన ప్రధాన్యం కలి గిన అవసరం, ఇంతవరకు జరిగిన గొప్ప పనులు ఏమిటో, చేయవలసినదేమిటో, అతని నుంచి ఆశిస్తున్నదేమిటో అతనికి తెలియాలి. "కర్మ" అంటే ఏమిటో అతనికి తెలియచెప్పాలి, కర్మ అంటే దయపీయమైన సంబంధమే కాదని, ప్రస్తుత వ్యవస్థకు లోబడి నడుచుకోవడం కూడా కాదని అతనికి మనం చెప్పవలసి వున్నది. కర్మ అనగా క్రియా త్మకతకి, విజయ సాధనకు, సమగ్రమైన సుఖజీవితంకోసం పాటుపడడానికి సంబం ధించిన చైతన్యయుత సిద్ధాంతం. సామాన్య పౌరుడు తన ప్రభుత్వాన్ని ఎన్నుకోడంలో అతని పాత్రలు ఏమిటో, అలాంటి ప్రభుత్వం అంటే ఏమిటో మనం అతనికి బోధపరి చాలి. అతడు తన దేశాన్ని, దాని చరి త్రను, దాని సిద్ధాంతాన్ని సహోత్కృష్ట మైన దాని సాంస్కృతిక వారసత్వాన్ని మాటి గర్వించదుగ్గ చియాలి. ఇంకా ఎట్టుక పేరు ప్రభుత్వాలు. ప్రాథమిక ఆర్థికాభివృద్ధి కోర్కెలు. అందుకోసం ఇతోధికంగా మరింత పరిశ్రమతత్వంతోగాను. సృజనాత్మక కృషి చేయాలని వాంఛను అతనిలో కలి గించాలి.

కొంటి రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాలలో ఏ ఈ సమస్యను ఎదుర్కొనేం దుకు మనల్ని మనం మళ్ళీ అంకితం చేసు కోవడమే భారత జాతీయ కాంగ్రెసు ముందున్నకర్తవ్యం. ఇవన్నీ భారతదేశంలో కలుగుతున్న మార్పులవల్ల ఉత్పన్నమవు తున్న కొత్త సమస్యలు, ఎదుగు పొదుగు లేని సమాజంలో పాత సమస్యలు సమసి పోయి, కొత్తవి ఆవిర్భవించడం అంటూ ఉండదు. కాబట్టి అద్భుత సూతన పిడ్డానం ప్రజ్ఞ లేదా వైఖరి అవసరం. కాక, పురోభివృద్ధి అంటే మార్పు మార్పువల్ల బహుశా మరింత కష్టమైన కొత్త సమస్య లను ఎదుర్కొనవలసిన వస్తుంది. స్వాతంత్ర్య సమరార్జనను పూర్వం స్వాతంత్ర్యసిద్ధి తర్వాత పరిణామాత్మకమైన పాత్ర నిర్వహిం చిన భారత జాతీయ కాంగ్రెసు, ప్రతి పరి ణామం దశలో తన కొత్త పాత్రను నిర్వ హించేందుకు సంసిద్ధమైతే మాత్రం భయపడవలసిన పనిలేదు. ఇందుకోసం, అవసరమైతే ఎదల కాంగ్రెసు సంస్థను పునర్నిర్మాణం చేయ వలసిన నా అభిప్రాయం.

యువజనులకు ఆహ్వానం

కాంగ్రెస్‌లో స్వజనాత్మకమైన అలోచన లను, పోకడలను మనం ప్రోత్సహించవలసి ఉన్నది. కొంతకాలంగా మనలో అలాంటి అలవడలు, పోకడలు లేకపోవడం చప్పు యువజనులు ముఖ్యంగా పరిహరించవలసి వున్న సందర్భం ఇదే యువకులందరికీ ప్రత్యేకంగా విద్యాసంస్థలలోని యువజను లను మన వారిలోకి ఆకర్షించడానికి మనకు శక్తిసామర్థ్యాలు వున్నప్పుడే. ఆ పని జరి గేందుకు వీలవుతుంది. విద్యాసంస్థలలో, పేరావులలో మన సంస్థకు గుర్తించి సరియ ప్రాయం కలిగించడంలో ఎంతవరకు కృత కృత్యులం అవుతామో, అంతమేరకు యువ జనులను సంస్థలోకి ఆకర్షించగలుగుతాము.

యువజనులు కాంగ్రెసులో చేరి, దానిని మరింత ఉపయోగకరమైన సంస్థగా మార్చి వలసిన మన విజ్ఞప్తి చేస్తున్నప్పుడే. పిల్లా ణ్యాక్షక వృత్తులలో వి అన్ని రంగాలలో వారి పదులకు మనఃపూర్వకంగా అంకితమైన కార్యకర్తల శిక్షణ కేంద్రాలను సంస్థ స్వయంగా ఎర్పాటు చేసుకోవలసి నా అభిప్రాయం. స్వాతంత్ర్య సమరకాలంలో, ఆ తర్వాత క్రమశిక్షణకు పేరుగాంచిన సేవాదళ్ళ పెంపొందించి. ద్రవ్యసరఫరా వలసి వస్తుంది. మహిళా విభాగాన్ని పునర్వ్యవస్థీకరిం చేందుకు చర్యలు చేయాలి. యువజనులలో సేవాభావాన్ని ప్రేరేపించవల సిన యువజన కాంగ్రెసు ఇంకా దక్కగా పనిచేయడం తప్పనిసరిగా. సత్వరంగా చేయవలసిన పని. మనం రకకాలుగా మాట్లా డడం విరమించాలి. సంస్కృతిరహితమైన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయాలను మనం సమైక్యంగా, సామరస్యంతో అమలు జరపాలి. ఇందుకు కేంద్రంలో, రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ సంస్థను సరిపిది. మెరుగు పరిచడం అవసరం. కాంగ్రెస్ అసామాజికగా మారిపోవడం ఇక ఎంతమాత్రం వీలుకాదు. కాంగ్రెస్ కార్యాలయం చక్కదకా. సామ ర్థ్యంతో పనిచేయాలి. అత్యుత్ప ఏకాభిప్రాయ సమన్వయం ఒకటి వుండాలి. ప్రజలతో సంబం ధాలను ఇప్పటికన్న మెరుగైనవిధంగా అవ సరం. క్రమబద్ధతలో పనిచేసే కార్యకర్తలు కావాలి. దేశంలో వి కాంగ్రెసు ప్రభుత్వాల మధ్య ఇతోధికమైన అవగాహన, అను సంధాన, సమన్వయం, సహకారం కూడా అవసరం, జటిలమైన ఈ సమస్యను గురించి అవసరమైన పరిశీలన జరిపేందుకు నాకు వ్యక్తి పొరికిన వెంటనే, మీ సలహాలు, సూచనలు ఆధారంగా కాంగ్రెసు సంస్థ కృషిని, కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిం చేందుకు అవసరమైన చర్య తీసుకోవాలని అనుకుంటున్నాను.

సమగ్రమైన జీవనంకోసం...

కాని, ప్రజాస్వామిక వ్యవస్థలో సామాన్య పౌరుడి విధులను గురించి అందరికి బోధపరిచడం కూడా మన ప్రధాన్యం కలి గిన అవసరం, ఇంతవరకు జరిగిన గొప్ప పనులు ఏమిటో, చేయవలసినదేమిటో, అతని నుంచి ఆశిస్తున్నదేమిటో అతనికి తెలియాలి. "కర్మ" అంటే ఏమిటో అతనికి తెలియచెప్పాలి, కర్మ అంటే దయపీయమైన సంబంధమే కాదని, ప్రస్తుత వ్యవస్థకు లోబడి నడుచుకోవడం కూడా కాదని అతనికి మనం చెప్పవలసి వున్నది. కర్మ అనగా క్రియా త్మకతకి, విజయ సాధనకు, సమగ్రమైన సుఖజీవితంకోసం పాటుపడడానికి సంబం ధించిన చైతన్యయుత సిద్ధాంతం. సామాన్య పౌరుడు తన ప్రభుత్వాన్ని ఎన్నుకోడంలో అతని పాత్రలు ఏమిటో, అలాంటి ప్రభుత్వం అంటే ఏమిటో మనం అతనికి బోధపరి చాలి. అతడు తన దేశాన్ని, దాని చరి త్రను, దాని సిద్ధాంతాన్ని సహోత్కృష్ట మైన దాని సాంస్కృతిక వారసత్వాన్ని మాటి గర్వించదుగ్గ చియాలి. ఇంకా ఎట్టుక పేరు ప్రభుత్వాలు. ప్రాథమిక ఆర్థికాభివృద్ధి కోర్కెలు. అందుకోసం ఇతోధికంగా మరింత పరిశ్రమతత్వంతోగాను. సృజనాత్మక కృషి చేయాలని వాంఛను అతనిలో కలి గించాలి.

ఇప్పటికన్న ఎక్కువగా రాష్ట్రాలకు అధి కారం. వనరుల అప్పగింపాలి. దీనివల్ల రాష్ట్రా లపై హెచ్చుభారాన్ని పెట్టడానికి, వారి లోటు వాట్లను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రాన్ని బూచిగా ఉపయోగ పెట్టకోకుండా నివారిం చందుకు వీలవుతుంది.

పేను ఇంతకుముందు పేర్కొన్నట్టు దేశవ్యాపితంగా చేపట్టబడుతున్న ఏకైక రాజకీయపార్టీ కాంగ్రెస్. ఏ కారణంవల్ల నైనా దానిబలం, వలకుదనం క్షీణించిన ఎడల, సంస్థలో అంతరంగికమైన స్పర్థలు, విభేదాలు కొనసాగడానికి అది అవకాశమి చినయెడల అలాంటి పరిణామం భారతదేశ నికి దుర్దినంగా ఉంటుంది. కేంద్రంలో లేదా హెచ్చు రాష్ట్రాలలో ప్రభుత్వ నిర్వహణ ఇరుపుదార్ల లను మోయగల మరొక పార్టీ ఏదీ దేశంలో లేదు కాబట్టి మన ఇటీవల చక్కబెట్టుకొని, ఇంటికిపట్టిన దూషణ

కాంగ్రెస్ చరిత్రలో ప్రస్తుత క్లిష్టదశలో, పరీక్ష సమయంలో ప్రతి కాంగ్రెసువాది తగి నంత ఆత్మపరిశోధనకు పూనుకొని, గాంధీజీ బోధించిన విశిష్ట సూత్రాల ప్రకారం కాను వ్యవహరిస్తున్నాడో లేదో తనకుతాను ప్రశ్నిం చుకోవాలని కూడా కోరుతున్నాను. ఎట్టుక ఉన్నప్పటికీ అలను తన ప్రవర్తనలో, నడ వడిలో అవసరమైన ప్రమాణాలను పాటిం చినట్లయితే సమస్యలేదు అంటే పైకారి రాగ ద్వేషరహితమై విస్పష్టమైనదిగా ఉన్నదా? కాంగ్రెసువాదులు వారికి వారు ఈ ప్రశ్నలు దరిపి వేయడం తప్పనిసరిగా. సత్వరంగా చేయవలసిన పని. మనం రకకాలుగా మాట్లా డడం విరమించాలి. సంస్కృతిరహితమైన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయాలను మనం సమైక్యంగా, సామరస్యంతో అమలు జరపాలి. ఇందుకు కేంద్రంలో, రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ సంస్థను సరిపిది. మెరుగు పరిచడం అవసరం. కాంగ్రెస్ అసామాజికగా మారిపోవడం ఇక ఎంతమాత్రం వీలుకాదు. కాంగ్రెస్ కార్యాలయం చక్కదకా. సామ ర్థ్యంతో పనిచేయాలి. అత్యుత్ప ఏకాభిప్రాయ సమన్వయం ఒకటి వుండాలి. ప్రజలతో సంబం ధాలను ఇప్పటికన్న మెరుగైనవిధంగా అవ సరం. క్రమబద్ధతలో పనిచేసే కార్యకర్తలు కావాలి. దేశంలో వి కాంగ్రెసు ప్రభుత్వాల మధ్య ఇతోధికమైన అవగాహన, అను సంధాన, సమన్వయం, సహకారం కూడా అవసరం, జటిలమైన ఈ సమస్యను గురించి అవసరమైన పరిశీలన జరిపేందుకు నాకు వ్యక్తి పొరికిన వెంటనే, మీ సలహాలు, సూచనలు ఆధారంగా కాంగ్రెసు సంస్థ కృషిని, కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిం చేందుకు అవసరమైన చర్య తీసుకోవాలని అనుకుంటున్నాను.

సమగ్రమైన జీవనంకోసం...

కాని, ప్రజాస్వామిక వ్యవస్థలో సామాన్య పౌరుడి విధులను గురించి అందరికి బోధపరిచడం కూడా మన ప్రధాన్యం కలి గిన అవసరం, ఇంతవరకు జరిగిన గొప్ప పనులు ఏమిటో, చేయవలసినదేమిటో, అతని నుంచి ఆశిస్తున్నదేమిటో అతనికి తెలియాలి. "కర్మ" అంటే ఏమిటో అతనికి తెలియచెప్పాలి, కర్మ అంటే దయపీయమైన సంబంధమే కాదని, ప్రస్తుత వ్యవస్థకు లోబడి నడుచుకోవడం కూడా కాదని అతనికి మనం చెప్పవలసి వున్నది. కర్మ అనగా క్రియా త్మకతకి, విజయ సాధనకు, సమగ్రమైన సుఖజీవితంకోసం పాటుపడడానికి సంబం ధించిన చైతన్యయుత సిద్ధాంతం. సామాన్య పౌరుడు తన ప్రభుత్వాన్ని ఎన్నుకోడంలో అతని పాత్రలు ఏమిటో, అలాంటి ప్రభుత్వం అంటే ఏమిటో మనం అతనికి బోధపరి చాలి. అతడు తన దేశాన్ని, దాని చరి త్రను, దాని సిద్ధాంతాన్ని సహోత్కృష్ట మైన దాని సాంస్కృతిక వారసత్వాన్ని మాటి గర్వించదుగ్గ చియాలి. ఇంకా ఎట్టుక పేరు ప్రభుత్వాలు. ప్రాథమిక ఆర్థికాభివృద్ధి కోర్కెలు. అందుకోసం ఇతోధికంగా మరింత పరిశ్రమతత్వంతోగాను. సృజనాత్మక కృషి చేయాలని వాంఛను అతనిలో కలి గించాలి.

చివరన ఒక విజ్ఞప్తి: మనం మన ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక లక్ష్యాలను సాధించు కోడానికి వీలుగా రాష్ట్రాలు, కేంద్రం మధ్య ఇప్పటికన్న మెరుగైన అన్యోన్యత నెలకొనడం అవసరమేగాక అవసరమైనం కూడా. అన్ని ప్రభుత్వాలు ఒకే రాజకీయ పార్టీకి చెందినవి కానందువల్ల. అలాంటి సహకార మరింత అవసరంగా ఏర్పడింది. ప్రభుత్వం ఏ పార్టీకి చెంది వున్నప్పటికీ, దేశ ఆర్థిక పోషణను పెంపొందించే కృషిలో, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రయత్నంలో సంపూర్ణమైన సహకారం, సమన్వయం నెలకొల్పవలసిన. దేశ సమగ్రతను కాపాడవలసిన అందరూ అంగీకరిస్తున్నారని నా గట్టి నమ్మకం. ఈ విషయంలో నాకు చేతనైన కృషి చేయ డానికి సిద్ధంగా వున్నాను.

ఉజ్జ్వల భవిష్యత్

పరిస్థితులు విరాళ, సమ్మోహ కలిగిస్తున్నం దున గొప్ప సవాళ్ళు నిలబడిపోయినట్లు అనుభవం నేలకొనున్నవారు కొందరు ఉన్నారు. స్వభావసిద్ధంగా వారు నిరాశ వాదులు కావడం లేదా అలా చెప్పడం వారికి సంతోషదాయకమైన విషయంకావడం లేక లేకపోవడి అలోచనలు అందుకు కారణంగా ఉంటుంది. నాకు అలాంటి భావం లేదు. గతం, భవిష్యత్, వర్తమాన కాలాలలో దేశాన్ని ఉజ్జ్వలమైన భవి ష్యత్తు పుతిసుకోవడానికి సంస కాంగ్రెసు ఒక్కటే దేశానికి ఎక్కువ పొద్దాం కలి గించగల సమర్థ కూడా కాంగ్రెసు ఒక్కటే గతంకన్న ఉజ్జ్వలమైన భవిష్యత్, భారత దేశాన్ని బలియం, సమైక్యంగా, ఆరోగ్య వంతంగా, సుఖప్రదంగా పునర్నిర్మాణం చేయదలిచిన మన కలను సంపూర్ణంగా సిద్ధింపచేయగలది కాంగ్రెసు ఒక్కటే. ఈ అశయ సాధనంకోసం మనందరి రియూ సమైక్యంగా వ్యవహరించాలి.

స్నేహితులారా! నా భావాలను, అభి ప్రాయాలను నేరుగా పరోక్షముగా ఎకటించాను కడపటి మూడు వారాలు ఎక్కా డాలలో కాంగ్రెసు పేరుమీద, సైకిలుగా పివిధ స్థాయిలలో అనేక సభలలో పని చేసి, పరిశీలనలో కొంత అనుభవం గడిం చి ఏమి మరి కొంత నేర్చి, చేయదానికి సిద్ధమైనాను. మీకు నాకు సలహాలు, సూచ నలు ఇచ్చి ఉజ్జీవరిచవలసి వున్నది. అవన్నీ నాకు ఇష్టంలోగా లభించగలవని ఆశిస్తున్నాను.

జై హింద్.

పార్టీలకు అతీతంగా సమస్యల అవగాహన

రాజకీయ పక్షాలకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

లోకసభ స్పీకరుకు అనంతపురంలో పౌర సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అనంతపురం, జనవరి 10—

రానున్న నాలుగు సంవత్సరాలలో దేశ సమస్యలు తీవ్ర రూపం దాల్చుతాయని, పార్టీలకు అతీతంగా అందరు కలసి సమస్యలను పరిష్కరించుకోవలెనని లోకసభ స్పీకరు శ్రీ నీలం సంజీవ రెడ్డి ఇక్కడ రాజకీయ ఎత్తులకు విజ్ఞప్తి చేశారు.

మొన్న స్థానిక మునిసిపల్ కౌన్సిల్‌వారు శ్రీ నీలం సంజీవరెడ్డికి పౌర సన్మానం చేశారు. చైర్మన్ శ్రీ టి.సి. పరిసింహులు శెట్టి సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ సన్మానానికి జవాబు చెబుతూ నేటి దేశం ప్రమాద పరిస్థితిలో పున్నదని, ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనవలసివస్తున్నదని, విదేశ మారకాన్ని కోట్లకు వెచ్చించి దానం దిగుమతి చేసుకుంటున్నామని విమర్శించారు.

"ఎన్నికలకు ముందు కాంగ్రెసు ఓడిపోతే మంచిదని మా ఎందుకన్నారంటే కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన వెంటనే అనేకమంది పదవీ వ్యామోహపరులు, పార్టీలు రాయితీల పార్టీలో ప్రవేశించారు, కల్మషం చేశారు. ఒక్కసారి కాంగ్రెసు ఓడిపోతే మాకు వస్తుందనుకున్నాను. కాని ఈరోజు అనేక రాష్ట్రాలలో ప్రతిపక్షాలవారు పరిపాలన చేస్తున్నారు. వీటిలో మధ్యతరగతి వర్గానికి ఎన్నడూ లేదు. ఇంతటి ప్రజాస్వామికవాదానికి ప్రమాదం ఏర్పడింది. అనేకమంది పార్టీ ఫిరాయింపులతో పదవులు కాస్తున్నారు. ఈ పద్ధతి ప్రజాస్వామ్యానికి ప్రమాదం" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

దేశ పరిస్థితులు దారితీయవలసిన హందీలాగ దేశ విధ్వంసానికి దారితీసేందని స్పీకరు హెచ్చరించారు. "దీనికి పరిష్కారమార్గం పెట్టకపోతే ఏ పార్టీకి చెందిన నేను అన్ని పార్టీల నాయకులను కోరుతున్నాను" అని ఆయన విజ్ఞప్తిచేశారు.

దేశంలో సంపద వృద్ధి అవుతూనే వున్నదని, పన్నులతోపాటు జనాభాకూడా వృద్ధి అవుతున్నదని, ఆదాయతి, అభివృద్ధి అవుతున్నదని సంపదలో ఏభాగం 250 మంది చేతులలో ఇరుక్కొనిపోయినదని, సంపద సమష్టికి ఉపయోగపడలేదని శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయపడ్డారు.

కౌన్సిలరు శ్రీ టి. అయన్న వందన సమర్పణం చేశారు.



రాజా వాసిరెడ్డి బాలా చంద్రశేఖర వరప్రసాద్ కాలధర్మం

అమరావతి రాజా

విజయవాడ, జనవరి 10— అమరావతి రాజా మన్నెలాన్ శ్రీ రాజా వాసిరెడ్డి బాలా చంద్రశేఖర వరప్రసాద్ బహద్దుర్ నిన్న తమ 71 ఏట మ దాసులో కాలధర్మం చెందారు. దూన సంస్కారాలను మరునటి రోజున కృష్ణానదిగంగ (అందిరు)లో జరిపారు.

వీరు పల్లవిరాజా శ్రీ మంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహదూర్ వారగారు. శ్రీమంతు రాజా యార్లగడ్డ రామకృష్ణ ప్రసాద్ మామగారు.

తువాకితో భార్యను హత్యచేసిన భర్త

గుంటూరు జిల్లా గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 10— గుంటూరు జిల్లా తాళ్లపల్లి గ్రామంలో మున్ను బాగిన్ను అనే వ్యక్తి తన భార్యను తుపాకితో కాల్చి చంపేసి ఆత్మహత్య అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. పోలీసులు ఆ కేసు దర్యాప్తును ప్రారంభించారు.

విజయవాడ పట్టణ విద్యార్థి ఆరునైజర్ల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జనవరి 10— హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారనే కారణంగా పట్టణ విద్యార్థి సంఘ ఆర్గనైజర్లు శ్రీ జి. రాధాకృష్ణమూర్తిని, పి. హెచ్ చంద్రశేఖరను నిన్న విజయవాడ టౌన్ పోలీసు అధికారులు అరెస్టు చేసి రిమాండులో ఉంచారు.

విపణివీధి

విజయవాడ, జనవరి 10—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	505.00
" 10 గ్రాములు	5.10

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	480.00
కృష్ణాజిల్లాలో	460.00
అమలాపురంలో	450.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపు	34.50
వెంబల్లు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కుపు	72.00
వెంబల్లు	80.42

అపరాలు

ఎండుమిర్చి	132.00
పసుపుముక్క	140.00
పసుపు	122.00
కనగలు	200.00
పెరుగుపప్పుకాయ	93.47
దుళనగ పప్పు	182.50
దుళనగ మూడి	30[illegible].50

జామా
అమర్‌చంద్ మోహన్‌చంద్
పి. బి. నెం. 518 సుందరాచారి వీధి, పి. బి. నెం. 16460 బొల్లారం-16.

ఆకాశవాణి

శుక్రవారం, జనవరి 12

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి, 6.50 బజారు ధరలు, 6.55 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీ మార్గం, 7.40 ఎన్.రంగనాయకమ్మ గ్రంథం 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 లలిత సంగీతం, 6.30 చిత్రతరంగిణి, 6.40 తెలుగువారు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఎడుగు బాలు, 7.15 సంక్షేమము, 7.45 క్రాంతిపథం 8.00 సాహిత్యసంధిని: 8.30 గ్రంథం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ధ్వనిమంజరి 9.30 హైదరాబాదు వరకు 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసారి సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, సుంగళ ధ్వని 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 7.40 సరాగసంగీతం, 7.45 సూక్తిముక్తావళి, 7.50 బజారుధరలు 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.10 వెలుగుబాట, 7.30 సరిదయ పత్రం, 7.45 క్రాంతిపథం, 8.00 సాహిత్యసంధిని, 8.30 చిత్రసీమ, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 రేడియో మంచి రేలు, 9.30 పేక హాస్యపు క్లాసికల్ ఎల్లా వెంకటేశ్వరరావు వయలిన్, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి

368 మీ (1060 కి.హెర్ట్జ్)

మ॥ 2.00 మొహబాయి ఇర్ఫాన్, 2.10 ఉర్దులో వార్తలు, 2.20 మధుర సంగీత 2.30 కయాల్, 3.30 సమయానికి 3.45 జానపదగేయాలు, 9.15 ఉర్దులో వార్తలు 9.30 ఉర్దులో కార్యక్రమం, 10.00 జనగణమన, ప్రసార సమాప్తి



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers, Ltd., Vijayawada #2 Editor : Narla Venkateswara Rao

విజయవాడ - శ్రీ దుర్గాకళామందిరంలో జనవరి 11, 12, 13, 14, 15 తేదీలలో అర్ధరాత్రి 1-30 గంటల ఆటలు గలవు. 13, 14, 15 తేదీలలో ఉదయం 9-30 గంటల ఆటలు గలవు.